



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 01-09-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 302 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సీఎం జగన్ రెండు రోజుల కడప జిల్లా పర్యటన



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రేపు (బుధవారం), ఎల్లుండి(గురువారం) వైఎస్సార్ కడప జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా రేపు మధ్యాహ్నం 3.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి కడప బయలుదేరనున్నారు. సాయంత్రం 4.50 గంటలకు ఇడుపులపాయ చేరుకుని పార్టీ నాయకులతో మాట్లాడి, వైఎస్సార్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌లో రాత్రికి బస చేస్తారు. గురువారం

తరువాయి 2లో..

## నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు

### : ఏపీ హైకోర్టు

అమరావతి: కర్నూలులో మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటుపై దాఖలైన పిటిషన్‌లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. క్యాబినెట్ మంత్రులతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని.. పార్టీలుగా చేసి అందరికీ నోటీసులు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. కాగా పిటిషనర్ వాదనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. క్యాబినెట్ మంత్రులకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని

తరువాయి 2లో..

## నిర్మలా సీతారామన్‌తో మంత్రి బుగ్గన భేటీ

### రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ



న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పందిస్తూ.. అన్ రాక్ అల్యూమినియం కంపెనీ వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అన్ రాక్ కంపెనీ అంతర్జాతీయ న్యాయస్థానంలో ఉన్న ఆర్బిట్రేషన్ కేసుపై చర్చించినట్లు బుగ్గన పేర్కొన్నారు. ఆ సంస్థకు అవసరమైన బాక్సైట్‌ను సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. న్యాయపరంగా కేసు పరిష్కారమైతే ఒక పెద్ద కంపెనీ రాష్ట్రానికి వస్తుందన్నారు. అంతే కాకుండా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ సంస్థల ఏర్పాటు గురించి కేంద్ర మంత్రితో చర్చించినట్లు ఆయన వెల్లడించారు. వీటిని నెలకొల్పేందుకు అవసరమైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. విద్యా సంస్థలు, నైపుణ్య శిక్షణ అభివృద్ధి సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీలైనన్ని ఉండాలన్నది సీఎం జగన్ ఉద్దేశం అని తెలిపారు. పోలవరం అంశం నిధుల విడుదల ప్రోగ్రెస్‌లో ఉందన్నారు.

**రాజకీయ లబ్ధి కోసమే టీడీపీ ఆరోపణలు**

తమ రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రం పాడైపోయిన పర్వాలేదనే తరహాలో టీడీపీ ఆలోచిస్తోందని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన దుయ్యబట్టారు. టీడీపీ దుర్మార్గానికి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అప్పులపై తెలుగుదేశం పార్టీ అనవసరపు రాద్ధాంతం చేస్తోందని పేర్కొన్నారు.


కరోనా కష్టకాలంలో పేదలను కాపాడడం కోసం అప్పులు తీసుకొచ్చామని, తెలుగుదేశం హయాంలో కరోనా లేనప్పటికీ అప్పులు చేశారని మంత్రి బుగ్గన అన్నారు. కరోనా కారణంగా పెరగాల్సిన ఆదాయం పడిపోయిందని,

తరువాయి 2లో..

విజయనగరం, శ్రీకాకుళం ను వెనుకబడ్డ జిల్లాలుగా మార్చిన

## ఘనులు అశోక్, అచ్చన్న లు

- విశాఖను పాలనా రాజధానంటే ఓర్వలేని పచ్చనేతలు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చర్చావేదికలు నిర్వహిస్తారు
- తండ్రీ కొడుకులు (చంద్రబాబు, లోకేష్) ఇద్దరూ ఇంత త్వరగా చేతులెత్తేస్తారనుకోలేదు
- ఫీజులు నియంత్రణపై తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తుంటే బాబు అనుకూల మీడియా గోలచేయడమేంటో!
- టోక్యో పారాఒటింపిక్ లో కాంస్యం సాధించిన సింగ్ రాజ్ అదానాను అభినందించిన విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : శ్రీకాకుళం, విజయనగరం లను రాష్ట్రంలోనే అత్యంత వెనుకబ్డడ జిల్లాలుగా మార్చిన ఘనులు అశోక్ గజపతిరాజు, అచ్చెన్నాయుడులని మీరు ముఖ్య అతిధులుగా ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చర్చావేదిక నిర్వహించడం విడ్డూరంగా ఉందని రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్చార్జ్ విజయసాయి రెడ్డి ఎద్దేవా చేసారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలకు వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే తట్టుకోలేరు, విశాఖ పాలనా రాజధాని అవుతుందంటే ఓర్వలేని ఈ టిడిపి నేతలు సిగ్గూశరం లేకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చర్చావేదికలు పెడుతున్నారని మండిపడ్డారు. పచ్చపార్టీ భవిష్యత్

తరువాయి 2లో..

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రూ.2 కోట్లతో ఆధునీకరించి డా.బి.ఆర్. అంబేద్కర్ కళా వేదికను మంగళ వారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం సమక్షంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. డా.బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలాలంకరణ, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సమర్థవంతంగా పాలన సాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని ఆయన చెప్పారు. వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఒకేసారి 14 వైద్య కళాశాలలు మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ముందుచూపుతో ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. బాధ్యాయుతంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. వార్డు, గ్రామ

తరువాయి 2లో..

## డా. అబ్దుల్ కలాం ఆదర్శంగా యువత ఉన్నత లక్ష్యాలు సాధించాలి

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం : యువత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తగరపువలసలోని అవంతి కాలేజ్ లో జరిగిన జాబ్ మేళా-2021 లో మంత్రి పాల్గొన్నారు. ఈ జాబ్ మేళా యువతకు ఒక నిచ్చెన వంటిదని,

తరువాయి 2లో..





## ఏపీలో కొత్తగా 1,115 కరోనా కేసులు..

అమరావతి: గడిచిన 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 52,319 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,115మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి19 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,857 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 1,265 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19లక్షల 85 వేల 566 మంది డిశ్చార్జ్ అయ్యారు.

ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం14,693యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,66,29,314 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.




## నక్కపల్లి మండలంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



నక్కపల్లి : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున నక్కపల్లి మండలంలో మంగళవారం పర్యటించి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసారు. కలెక్టర్ తో పాటు పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబురావు పాల్గొన్నారు. ఆసుపత్రి సిబ్బంది వైద్యుల పని తీరును పరిశీలించారు. జనరల్ వార్డును పరిశీలించి అక్కడ తక్కువ సంఖ్యలో పేషెంట్లు ఉన్నట్లు గుర్తించి సూపరింటెండెంటును ప్రశ్నించారు. చికిత్స పొందుతున్న రోగుల కేస్ షీట్లను పరిశీలించి అందులో సరైన వివరాలు వ్రాయనందున వైద్యులను నిలదీసారు. ఆర్థోపెడిక్, గైనిక్ డాక్టర్లు విధులకు గైరుహాజరయినట్లు గుర్తించి వారికి షోకాజ్ నోటీసులను జారీ చేస్తున్నామన్నారు. డ్యూటీ లో ఉన్న వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో విధులను నిర్వర్తించాలని, రోగుల పట్ల , విధులపట్ల అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆసుపత్రిలో నిర్వర్తిస్తున్న కోవిడ్ టెస్టులు, వ్యాక్సినేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఇన్ పేషంట్లతో కలెక్టర్ మాట్లాడి అక్కడ వైద్యులు అందిస్తున్న ట్రీట్‌మెంటు గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు నర్సీపట్నం ఆర్.డి.ఓ ఆర్.గోవిందరావు పాల్గొన్నారు. వ్యాక్సినేషన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌జి మెగా

తరువాయి 2లో..

# 'మాస్కే కవచం'పోస్టర్లను ఆవిష్కరించిన కమిషనర్



విశాఖపట్నం :- కోవిడ్ నుండి మనకి మనం సంరక్షించుకోవడానికి మాస్కే కవచమని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. మంగళవారం ఆమె ఛాంబర్ లో మాస్కే కవచమని తెలిపే 7 సూత్రాల పోస్టర్లను ఆవిష్కరించారు. నగర ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కును ధరించాలని, చేతులు శానిటైజర్ తో శుభ్రం చేసుకోవాలని, భౌతిక దూరం పాటించాలని తెలిపారు. ప్రజలకు అవగాహన కొరకు ఈ పోస్టర్ల ను ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలోను, పాఠశాలలోనూ, వార్డు సచివాలయాలలోను ప్రదర్శించాలని తెలిపారు.

# వృత్తినే దైవంగా భావించే వ్యక్తి డి.ఎస్.పి ప్రసాద్

**- భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంబంధిత సేవా కార్యక్రమాలు చేపట్టాలి**

**- ఎస్ వి వి ప్రసాద్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ను అభినందించిన పద్మావతి**



చిత్తూరు /విశాఖపట్నం : ఎస్ వి వి ప్రసాద్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పదవీ విరమణ సందర్భంగా చిత్తూరులో పోలీసు శిక్షణా కేంద్రంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో పాల్గొన్న ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దంపతులు పద్మావతి బాలకృష్ణ . ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువ , చిత్రపటంతో సత్కరించి మీరు చేసిన సేవలు నిరుపమానమని, వృత్తినే దైవంగా భావించే మీరు ఎందరికో ఆదర్శప్రాయం అని పద్మావతి అన్నారు .మీ శేష జీవితము కూడా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పద్మావతి ఆకాంక్షించారు. భవిష్యత్తులో మీ సామాజిక సేవలను మరింత విస్తృతం చేయాలని దానికి తన వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్. సెంథిల్ కుమార్ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ రిశాంత్ రెడ్డి, పూడి నేతాజీ, తమరాల వెంకటరమణ ,బెందాళం విజయ్, శోభన్ బాబు ,హరి , రాజబాబు, కామేష్, శిక్షణ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు నిర్వాసితులు ఐక్య సంఘం కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ దీక్షలకు సంఘీభావం



గాజువాక : కుర్మన్న పాలెం దగ్గర గత కొన్ని రోజుల నుంచి ఉక్కు నిర్వాసితులు ఐక్య సంఘం కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష లు 200వ రోజుకు చేరుకున్న సందర్భం గా 24 గంటలు నిరాహార దీక్ష చెయ్యటం జరిగింది. ఈ దీక్షకు 87వ వార్డ్ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రగడ వేణు బాబు, దుగ్గపు దానప్పలు, బోండా గోవింద్రాజులు, ముద్దపు దామోదర్, ప్రగడ శ్రీను, వాసు, గాలి ఆనంద్,ప్రగడ రాము, ఉమ్మడి అప్పారావు, పితాని భాస్కర్ రావు,సి హె తాతారావు, ఎస్ బుజ్జి తది తరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



ములగాడ : పశ్చిమ నియోజకవర్గంలోని పలు వార్డులలో యాదవ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో రాష్ట్ర కార్యదర్శి, పశ్చిమ నియోజకవర్గ తెదేపా పరిశీలకులు, విశాఖ జిల్లా యాదవ సంఘం అధికార ప్రతినిధి మూర్తి యాదవ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59, 60,61 వార్డులలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా శ్రీకృష్ణ భగవాన్ కి నిర్వహించిన పంచామృతభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి, విజయనగరం నె లిమర్ల నియోజకవర్గం పరిశీలకులు, విశాఖ జిల్లా యాదవ సంఘం అధికార ప్రతినిధి మూర్తి యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవమైన శ్రీ కృష్ణుని జన్మాష్టమి వేడుకలలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.

మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలిపేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త యాదవ సంఘం ప్రతినిధులు వియ్యపు సన్యాసిరావు, దేవర అప్పలరాజు,కోన అప్పలరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలి

*-జీవీఎంసీ జోన్ 5జెడ్సీ*



ములగాడ : జీవీఎంసీ 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాలలో మంగళవారం జోన్ - 5 కమీషనర్ మేడపురెడ్డి మల్లయ్యనాయడు వార్డు వైకాపా అధ్యక్షులు పుర్రే సురేష్ యాదవ్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో పుర్రే సురేష్ పలు సమస్యలను జెడ్సీ దృష్టికి తీసుకొని వెళ్ళారు. దీనిపై జెడ్సీ ఆయా సమస్యలను సంబంధిత అధికారులతో దర్యాప్తు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల నివారణపై ఏర్పాటు చేసిన అవగాహణ సదస్సులో జెడ్సీ పాల్గొని మాట్లాడుతూ ఇంటిలో గల నీటి నిల్వలను రెండు రోజుల కంటే ఎక్కువగా ఉంచరాదని అలాగే ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించి ఇంటిలోపల, ఇంటి ఆవరణలోనూ, మేడలపైన గల నీటి నిల్వలు ఉన్న పాత్రలలో పాతనీరు తొలగించి వాటిని ఆరబెట్టి మరలా క్రొత్త నీరు నింపుకోవాలన్నారు. అలాగే ఫ్రిజ్ వెనుక వైపు గల చిన్నపాటి బాక్స్ లోనూ, రుబ్బురాళ్ళలోనూ, మనీప్లాంట్ లోనూ ప్రతీ రోజు నీటిని తొలగించాలన్నారు. చిన్నపాటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా కోవిద్ వ్యాక్సినేషన్ 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతీ ఒక్కరూ వేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షులు పుర్రే సురేష్ తో పాటు డిఇ ఏడుకొండలు, ఎఇలు సత్యనారాయణ, కనకరాజు, వార్డు స్పెషల్ ఆఫీసర్ తులసీ, వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ త్రిమూర్తులు, మలేరియా సూపర్ వైజర్లు నూనెల శ్రీనివాస్ యాదవ్, డి శ్రీనివాసరావు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నక్కపల్లి మండలంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలం గాంధీనగర్ లో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్ని తనిఖీ చేసారు. సెంటర్ లో డిజిటల్ అసిస్టెంట్లు, వాలంటీర్లు అందుబాటులో లేకపోవడంతో ఎం.డి.ఓను కలెక్టర్ నిలదీసారు. తక్షణమే సచివాలయ సిబ్బందిని వ్యాక్సినేషన్ సెంటర్ లో ఉండాల్సిందిగా ఆదేశించారు. నక్కపల్లి తాసిల్దారు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనీఖీ చేసారు. అనంతరం జిల్లా స్థాయి గృహనిర్మాణ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు, జగనన్న హౌసింగ్ కాలనీ లే అవుట్లు వారాంతపు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. రోడ్లు, బోర్ వెల్స్, నీటి సరఫరా, విద్యుత్తు తదితర మౌళిక వసతులను వేగవంతం చేయాలన్నారు. లే అవుట్లలో గృహలను నిర్మించుకొనే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ఇసుక, సిమెంటు, ఐరన్ తదితర మెటీరియల్ ను ఎప్పటి కప్పుడు సరఫరా చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో నర్సీపట్నం ఆర్.డి.ఓ. ఆర్.గోవిందరావు పాల్గొన్నారు.

## నిర్మలా సీతారామన్‌తో మంత్రి బుగ్గన భేటీ

అందుకే ఈ పరిస్థితుల్లో అప్పులు చేయక తప్పడం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వసనీయతను దెబ్బతీసేలా టీడీపీ ప్రవర్తిస్తోందని, ఆ పార్టీ ప్రవర్తన కారణంగా మొత్తం రాష్ట్రానికే నష్టం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

### డా. అబ్దుల్ కలాం ఆదర్శంగా యువత ఉన్నత లక్ష్యాలు సాధించాలి

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకుని స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు ఇచ్చేలా జీవో తీసుకొచ్చారని తెలిపారు. కంపెనీలు కూడా స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా నిరుద్యోగాన్ని తగ్గించాలనేది ముఖ్యమంత్రి ఉద్దేశమని చెప్పారు. డిగ్రీ చదివిన యువత కూడా తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకుని జీవితంలో పైకి ఎదగాలన్నారు. హార్డ్ వర్క్, డెడికేషన్ ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని.. తమలోనున్న నైపుణ్యంతో ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అన్నారు. యువతకు ముఖ్యంగా కమ్యూనికేషన్ స్కిల్స్, హార్డ్ వర్క్, నిజాయితీ, నిబద్ధత ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతిరంగంలోనూ మంచి, చెడు ఉంటాయని.. మంచివైపు అడుగులేస్తూ జీవితంలో ఎదగాలని అన్నారు. స్వామి వివేకానంద భావాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన నిజమైన హీరో అన్నారు. జాబ్ మేళాలో 1860 పోస్టులు ఉన్నాయని.. 32 సంస్థలు ఉద్యోగాలు కల్పించేందుకు వచ్చాయని.. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి అభిలాషించారు.

## సీఎం జగన్ రెండు రోజుల కడప జిల్లా పర్యటన

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొని నివాళులు అర్పించనున్నారు. ఆ తర్వాత పార్టీ నాయకులతో సీఎం జగన్ భేటీ అవుతారు. అదే రోజు ఉదయం 11.30 గంటలకు కడప ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి 12.45 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదు

కోర్టు తేల్చి చెప్పింది. మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త ఏర్పాటుపై దాఖలైన పిటిషన్లు అన్ని కలిపి వింటామన్న హైకోర్టు.. కోర్టు ఇచ్చే తుది తీర్పునకు అనుగుణంగానే కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపింది. కాగా తదుపరి విచారణ 5 వారాలకు వాయిదా వేసింది.

## విజయనగరం, శ్రీకాకుళం ను వెనుకబడ్డ జిల్లాలుగా మార్చిన ఘనులు అశోక్, అచ్చన్న లు

అనుకూల మీడియాకు అప్పగించి తండ్రీ కొడుకులు ఇద్దరూ ఇంత త్వరగా చేతులెత్తేస్తారని అనుకోలేదని విజయసాయి మరో ట్వీట్ లో పేర్కొన్నారు. ఒకరకంగా చెప్పాలంటే వారికి జిపిఏ వ్రాసి ఇచ్చినట్టే అవుతుందని ఏద్దేవా చేసారు. వారు వ్రాసిన కథలకు మురిసిపోతూ ప్రజాక్షేత్రాన్ని పూర్తిగా మర్చిపోయారని, 40 ఇయర్స్ ఇండస్ట్రీ ఈ విధంగా సాగుతోందని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజలు నియంత్రణపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయానికి తల్లితండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కార్పోరేట్ యాజమాన్యాలు సైతం నోరుమెదపడం లేదని, జనాలు వెంటపడతారనన్న భయంతో బాబు కూడా కిక్కురుమనడం లేదని అయితే ప్రజలతో ఏ సంభందములేని బాబు అనుకూల మీడియా గోలచేయడమేంటని విశ్మయం వ్యక్తం చేసారు. వీళ్లు బాబుకు కట్టుబానిసలు కాక ఇంకేమనాలని మరో ట్వీల్ లో పేర్కొన్నారు.

టోక్యో పారా ఒలింపిక్స్ లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ ఫిల్టర్ ఈవెంట్ లో భారత్ తరుపున కాంస్యపతకం సాధించిన సింగ్ రాజ్ అదానాకు విజయసాయి శుభాబినందనలు తెలిపారు. సింగ్ రాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చారని, భవిష్యత్ లో మరెన్నో విజయాలు సాధించాలని కాంక్షిస్తున్నట్లు ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. దీంతో టోక్యో పారా ఒలింపిక్స్ లో భారత్ కు పతకాల సంఖ్య 8కి చేరిందని అన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం



సచివాలయం వ్యవస్థ పారదర్శకంగా తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. కె. ఆర్.స్టేడియం పూర్తి చేస్తామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్య మంత్రికి పరిస్థితి తెలియజేసి నిధుల విడుదలకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ రూ.2 కోట్లతో ఆధునీకరణ చేయడం సంతోషదాయకం అన్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు అవసరమగు నిధులు మంజూరు చేసి పూర్తి స్థాయిలో ఆడిటోరియం తయారు కావడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌర్యాలు కల్పిస్తుందని ఆయన చెప్పారు. నాడు - నేడు కార్యక్రమంలో పాటశాలలు ఆహ్లాదకరమైన వాతావరణంలోకి మార్పు చెందాయన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సహా ఇతర ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాలు కల్పన చేసి స్థానికంగా మంచి వైద్యం అందించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్వజన ఆసుపత్రిలో పడకలు లేనప్పుడు మాత్రమే ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలు సహకరించాలని, కాలువల్లో చెత్తను వేయరాదని సూచించారు. పట్టణంను నాలుగు వందల మంది సిబ్బంది పరిశుభ్రంగా ఉంచడం కష్టసాధ్యం అన్నారు. జిల్లా కేంద్రంలో మంచి ఏసి ఆడిటోరియం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రహదారుల విస్తరణ కు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కుందువానిపేటలో పేదలకు ఇళ్ల పంపిణీ జరుగుతోందని పేర్కొంటూ రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు అవినీతి, అక్రమాలకు తావులేకుండా మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. అర్హులు మాత్రమే పొందాలని సూచించారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యం తో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.1.50 లక్షల కోట్లు పేదలకు వివిధ కార్యక్రమాల క్రింద జమ చేశామని ఆయన అన్నారు. కరోనా మూడవ దశ వ్యాప్తిలో ఉందని వివిధ దేశాల్లో అధిక స్థాయిలో ఉందని దీని దృష్ట్యా ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, స్థానిక ప్రజలు అందుకు సహకరించి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ కళా వేదిక ఎంతో అవసరమని అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ 288 గృహాలు కుందువాని పేటలో నిర్మాణం జరిగిందన్నారు. రూ.5.50 లక్షల యూనిట్ ఖరీదుతో నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 145 మందికి మంజూరు పత్రాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. కళా వేదికకు మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. కళా వేదిక నిర్వహణకు ఒక కమిటీ నియమిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుందు వాని పేటలో నిర్మించిన గృహలకు పట్టాలను లాటరీ పద్ధతి ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వెంకటరత్నం, డబ్లు.ఐ.డి.సి కార్యనిర్వాహక ఇంజనీర్ కె.భాస్కర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రామారావు, డి సి సి బి మాజీ అధ్యక్షులు ఎస్ వి రమణ, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు, గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకుంటున్న

# పరవాడ మండల గ్రామ సచివాలయ సిబ్బంది



పరవాడ : గ్రామవార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు సంపాదించి, ప్రజలకు ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ను వారి ఇంటి వద్దకే అందిస్తు వారి యొక్క వీది నీర్వహన తో పాటు, వారికీ వచ్చే జీతంతో మరొక సారి అనాధ పిల్లలకు సహాయం చేసి వారికీ వున్న సేవ బావాని తెలియ జేశారు. పరవాడ మండలంలో గల 14 గ్రామాల సచివాలయాలలో పని చేస్తున్న మొత్తం సిబ్బంది అంతా ప్రతి నెల జీతం నుంచి కొంత సొమ్మును పక్కన పెట్టి అలా వచ్చిన మొత్తముతో ప్రతి మూడు నెలలకు ఒకసారి అనాధ పిల్లలు మరియు పేద ప్రజల కొరకు ఉపయోగించాలని నిర్ణయించుకొని ఇప్పటికే ఎన్నో సేవ కార్యక్రమాలు చేసియున్నారు. సోమవారం ఎన్ ఎడి లో గల జనరేషన్ యువఅనే బాలబాలికల ఆశ్రమంలో వారికీ కావలిసిన 17,000 రూ. విలువ చేసే బియ్యం, వంట సరుకులు, కాయగూరలు, ఆయిల్, బుక్స్ మరియు ఇతర వస్తువులు మండల సచివాలయం సిబ్బంది ద్వారా అందజేశారు. అలాగే వీరు చేసే ప్రతి కార్యక్రమంకు మిగిలిన మండలంలో పని చేస్తున్న సచివాలయ సిబ్బంది కూడా కలిసివస్తే ఇలాంటి మంచి పనులు మరిన్ని చెయ్యగలము అని పరవాడ మండల సచివాలయం అసోసియేషన్ సభ్యులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమము లో పరవాడ మండలంలో గల 14 గ్రామాల సచివాలయ సిబ్బంది తధితర్లు పాల్గొన్నారు.

## నులిపురుగుల దినోత్సవం సందర్భంగా

# ప్రాధమిక పాఠశాలలో విద్యార్ధులందరికీ మందులు పంపిణీ



విశాఖపట్నం : ఆరోగ్యమైన జీవి తాన్ని పిల్లలకు అందించడం వల్ల భవిష్యతుల్లో పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారై వారిలో నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుందని విశాఖపట్నం జిల్లా ఆరోగ్య కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.సురేష్ అన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సంద ర్భంగా విశాఖపట్నం వాల్తేరు ప్రాధమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్ధు లందరికీ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులి పురుగులు వ్యాపిస్తాయని, కలుషిత ఆహరం, ఈగలు వాలిన తిను బండారాలు, దుమ్ము, ధూళి పడిన పదార్థాలు తినడం వల్ల, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన వల్ల నులిపురుగులు వ్యాప్తి చెందుతాయన్నారు. చిన్నతనంనుంచే పిల్లలకు పరిశుభ్రతపై తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో.....

డాక్టర్ పైడిశ్రీ, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ.కృష్ణవేణి మరియు ఉపా ధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జివియంసి 35వ వార్డు ప్రజలందరూ

# వాక్సిన్ వేయించుకుని ఆరోగ్యంగా ఉండాలి

### కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : జివింయంసి 35వ వార్డు ప్రజలందరూ వాక్సిన్ వేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు కోరారు. మంగళవారం 35 వ వార్డులో ఉన్న పూర్ణా మార్కెట్ లో వాక్సిన్ మెగా క్యాంప్ ఏర్పాటుచేసి అందరి దగ్గరకూ వెళ్లి వాక్సిన్ వేయించారు.ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ జి సృజన ల ఆదేశాల మేరకు తన వార్డులో అందరికీ ఉప యోగపడేలా మెగా వాక్సినేషన్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని సచివా లయాలలో మరియు ఇంటింటికీ వాక్సిన్ నినాదంతో కోవిడ్ వాక్సిన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ వాక్సిన్ వేసుకోవాలనే ఆకాంక్షతో జగన్మో హన్ రెడ్డి అందరికి అందుబాటు లో వ్యాక్సిన్ తీసుకు వచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వాక్సిన్ వేయించుకోవాలని విల్లూరి భాస్కర రావు కోరారు. సుమారు 200-400 డోస్ లను ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.అనంతరం స్థానిక సచివాలయాన్ని సందర్శించి రిజిస్టర్ లను తనిఖీ చేశారు.

## నూతనంగా ఎన్నికైన

# అధ్యక్ష కార్యదర్శి విలేకరుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



హుకుంపేట : హుకుంపేట మండలం నూతన అధ్యక్షా సంఘం ఎన్నికలు మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు అధ్యక్షా కార్యదర్శులుగా అగతం బిడి చిట్టి బాబు, టి. వెంకటరమణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప అధ్యక్షులుగా బి. శంకర్రావు, కోశాధికారిగా కె. కొండ బాబు జాయింట్ సెక్రటరీగా కె. ఆనంద్, ట్రెజరర్ గా ఎస్. బాలరాజు, ముఖ్యాసలహాదారులుగా గంగాధర్,కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షు లుగా జి.సాయి, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మేశ్వరావు, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, కనకరాజు, భీమన్న, బాలాజీ, దేవరజ్, చిరంజీవి, సురేష్ బాబు, సిహెచ్. శంకరరావు ఎన్ను కున్నారు. మండలంలో ప్రజా సమస్యల పై నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. నూతన ప్రెస్ క్లబ్ కు కృషి చేస్తామని తెలియజేశారు.

## వైస్సార్సీపీ దళిత నాయకుడు గంట్యాడ శంకరరావు దహన ఖర్చుల నిమిత్తం

# ఎమ్మెల్యే వాసుపల్లి రూ.10,000/- లు వితరణ



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజక వర్గ పరిధిలోని 27వార్డ్ దొండపర్తి ఎస్.సి కోలనికి చెందిన వైస్సార్సీపీ దళిత నాయకుడు గంట్యాడ శంకరరావు మంగళవారం గుండెపోటు తో చని పోయారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలియ జేస్తూ, దహన ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమాఉ తమ సొంత నిధుల నుండి రూ.10,000/- ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు 27వవార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన అమెరికా మేధోహక్కుల అధికారి


జాన్ కాబెకాను సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్ర విశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికా ఎంబసీలోని సౌత్ ఏషియా యుఎస్ మేధోహక్కుల విభాగం ఉన్నతాధికారి జాన్ కాబెకా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలను చర్చించారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో మేధో హక్కుల పరిరక్షణ, పేటెంట్‌లకు దరఖాస్తు చేయడం, ఐపిఆర్ కోర్సుల అమలు వంటి అంశాలను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. మేధోహక్కులను గౌరవిస్తూ ఆవిష్కర్తలను ప్రోత్సహించడం పెట్టుబడులను ఆకర్షించడం ఎంతో అవసరమన్నారు. ఉమ్మడి భాగస్వామ్యంపై సాధ్యాసాధ్యాలను చర్చించారు. తద్వారా ఏయూలోని ఐపి, ఇన్నోవేషన్‌కు ఉన్న అనువైన పరిస్థితులను మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్సిటీలో అమెరికన్ కార్నర్‌ను అమెరికన్ కాన్సులేట్ ఏర్పాటు చేస్తోందన్నారు. ఉన్నత విద్యలో అవకాశాలు, కళలు, సంస్కృతి వంటి అంశాలను తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో ప్రభావవంతమైన స్టార్టప్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్న విధానం వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఐపిఆర్‌ను తప్పనిసరి సబ్జెక్టుగా అందిస్తున్న విధానం, ఏయూను రాష్ట్ర ప్రభుత్వం ఐపిఆర్ నోడల్ ఏజన్సీగా గుర్తించిందని తెలిపారు. ఏయూ ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకోవాలని జాన్ కాబెకాను ఆహ్వానించారు. తద్వారా ఐపి. టెక్నాలజీ బదలాయింపు, వాణిజ్యపరంగా మార్పు చేయడం సాధ్యపడతాయన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు ఏయూ ఇంక్యుబేషన్ కేంద్రాల ప్రగతిని వివరించారు. అనంతరం జాన్ కాబెకాను వర్సిటీ తరపున సత్కరించారు.

# ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విస్తరిపజేస్తున్న బీజేపీ

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.జె.స్టాలిన్




విశాఖపట్నం : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆర్ ఎస్ ఎస్ మనువాద భావజాలాన్ని విస్తరింపజేస్తూ ముందుకు వెళుతోందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 72 వ జీవీఎంసీ కార్పొరేటర్ ఎ.జె.స్టాలిన్ పేర్కొన్నారు.సీపీఐ విశాఖనగర సమితి సమావేశం మంగళవారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి ఎస్ కె రెహమాన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎ జె స్టాలిన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో రెండోసారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు పరచకపోగా దేశంలో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ ఆర్ఎస్ఎస్ ఏజండాను అమలుచేస్తూ పరిపాలన సాగిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైస్సార్ ప్రభుత్వం సంక్షేమ కార్య క్రమాల అమలు ముసుగులో రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టి పరిపాలన సాగిస్తున్నారని, సంక్షేమ ముసుగులో అభివృద్ధి కుంటిపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్క రణల ముసు గులో విశాఖ నగరంలో ఇంటి పన్నులు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు వేయడానికి ప్రభుత్వం సిద్ధమౌతోందని, అలాగే చెత్త పన్ను కూడా పెంచాలని నిర్ణహించడం ప్రజలపై భారాలు వేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు, సహాయ కార్యదర్శి కె సత్యంజనేయ, కార్యవర్గ సభ్యులు కె సత్యనారాయణ, జి వామనమూర్తి, పి చంద్రశేఖర్, జి రాంబాబు, ఆర్ శ్రీనివాసరావు, ఎం డి బేగం, అల్లు బాబూరావు,వై ఎన్ భద్రం పైలా ఈశ్వరరావు, టి.సాంబమూర్తి తదితరులతో పాటు సమితి సభ్యులు శాఖ కార్యదర్సులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంగోశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారికృష్ణాపురం గోశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు దేవస్థానం ఈఓ సూర్యకళ. గోపూజ నిర్వహించారు. ఇందులో విశాఖ డీఎఫ్ఓ అనంత్ శంకర్ ఐఎఫ్ఎస్ విశాఖ జూ క్యురేటర్ డాక్టర్ నందిని సలారియా ఐ ఎఫ్ ఎస్ కూడా పాల్గొన్నారు. ఆలయం గోశాల గోమాత విశిష్టతను వారికి ఈఓ సూర్యకళ వివరించారు ఇటీవలే ఆలయం, గోశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేశారు అటవీశాఖ తరపున ఈఓ సూర్యకళ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని డీఎఫ్ఓ తెలిపారు.





# కాలుష్య నివారణకు చర్యలు చేపట్టండి



కంచరపాలెం : విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చేపడుతున్న కొకింగ్ కోల్ బొగ్గు ధూళి లోడింగ్ మరియు అన్ లోడింగ్ కారణంగా స్థానిక కోటవీది పరిసర ప్రాంత నివాసితులు వాయు కాలుష్యం వలన చాలా ఇబ్బందులు గురౌతున్నారని స్థానిక సీనియర్ న్యాయవాది ఎం ఎ రసూల్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ మాట్లాడారు . ట్రక్కులు, రైల్వే వేగన్ ల ద్వారారాత్రి, పగలు అనే తేడా లేకండా రవాణా జరుపు తున్న కోల్డ్ డస్ట్ వల్ల తీవ్ర కాలుష్యం వేదజల్లుతూ.ఓపెన్ స్టాక్ యార్డ్ లో.కోల్డ్ డస్ట్ నిబంధనలు కు విరుద్ధంగా నిల్వలు ను ఉంచడం ద్వారా ను మరియు శాస్ట్రీయ పరంగా నీళ్లు జల్లుట టాల్ పాన్లు కప్పకుండా వుండటం వల్ల.కోటవీది, కొబ్బరి తోట,జ్ఞానాపురం, సీతమ్మదారా,ఎం విపి కోలని వరుకు. ఈ ధూళి వ్యాపించి ప్రజలు లు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు . వివిధ దశల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి నిబంధనలు పాటించకపోవడం వల్ల వాయు కాలుష్యానికి అధికమౌతుందన్నారు.తద్వారా ప్రజలకు శ్వాస కొస వ్యాధులు,కంటి చర్మ వ్యాధులు సోకి వ్యాధి నిరోధక శక్తి క్షీణించి కోవిడ్ తదితర వ్యాధులకు గురవుతున్నారని ఆరోపించారు. భవిష్యత్ లో వ్యాధులకు గురి కాకుండా తగు చర్యలు చేపట్టి పోర్టు కాలుష్యం. అరికట్టాలని పోర్ట్ అధికారులకు,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి ఎం ఎ రసూల్ ఈసందర్భంగా కోరారు.

# విజయభాను సంపాదకీయం

## సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్ధోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.



విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులుగా నియమితులైన అడ్వకేట్ కరణం కృష్ణకు సీతమ్మధారలోని విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు నివాసంలో మురళి నగర్, మాధవధార వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు పాశల సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు సన్యాసిరావు మాస్టారు, ప్రధాన కార్యదర్శి వెన్నెల సూర్యనారాయణ, వెలమ సెంట్రల్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు చొక్కాకుల గోవింద పుష్పగుచ్ఛం ఇచ్చి కరణం కృష్ణ ను ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో వెలమ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి.కృష్ణారావు సేవలు ప్రశంసనీయం

ఉప సంచాలకులు వి.మణిరామ్



విశాఖపట్నం : సమాచార శాఖలో బి.కృష్ణారావు ఆడియో విజువల్ సూపర్వైజర్ ప్రశంసనీయమైన సేవలు అందించారని ఉపసంచాలకులు వి.మణిరామ్ పేర్కొన్నారు. డి.డి. కార్యాలయం ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పనిచేసిన కృష్ణారావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కృష్ణారావు సౌమ్యుడు, కార్యశీలి అని కొనియాడారు. 1984లో సర్వీసులో చేరి పబ్లిసిటీ అసిస్టెంట్, ఏవీఎస్ గా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పని చేశారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ విధినిర్వహణలో జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారుల నుండి అభినందనలు అందుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా సమాచార శాఖ సిబ్బంది ఆయన కుటుంబ సభ్యులు కృష్ణారావును ఘనంగా సన్మానించారు. సమాచార శాఖ అధికారులు, సిబ్బంది కృష్ణారావు మరుపురాని సేవలను తలచు కున్నారు.

ఈ కార్యక్రమంలో...

డివిజనల్ పౌరసంబంధాల అధికారులు డి. సాయిబాబా కే.సుమిత్రా దేవి, లైబ్రేరియన్ ఝాన్సీ రత్నాబాయి, ఎస్.ఏ. వి.శ్రీనివాసరావు, ఏపీఆర్ఓ ఎం. కిషోర్ కుమార్, ఫోటోగ్రాఫర్లు కే.వెంకట రావు ఎస్.మోహన్ బాబు, కార్యాలయ సిబ్బంది ప్రతిభా భారతి, ఇందిరాదేవి, కృష్ణ, ఖాదర్, అలీమ్, సత్య, నాయుడు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన
## ముగ్గురు పోలీసు అధికారులకు
### ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

అనంతగిరి : విశాఖపట్నం జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ కైలాసగిరి నందు జరిగింది.

పదవీ విరమణ పొందిన వారి వివరాలు:

01. ఎస్. వీరాంజనేయులు ఎస్ఐ స్పెషల్ బ్రాంచ్.
02. ఎస్.సామరెడ్డి హెచ్.సి అనంతగిరి పిఎస్.
03. ఎస్.వెంకటేశ్వరరావు హెచ్.సి డి.సి.ఆర్.బి.,

మంగళవారం పదవీ విరమణ పొందిన అధికారులకు సతీ సమేతంగా దుశ్శాలువతో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐ.పి.ఎస్., ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో అంకితభావంతో పనిచేస్తూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ ఆయురారోగ్యాలతో క్రమశిక్షణతో గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, ఎలాంటి సమస్య వచ్చినా తమను నేరుగా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పిలు ఎస్. అప్పలనాయుడు, ఆర్.పి.ఎల్.శాంతి కుమార్, ఇన్స్పెక్టర్ లు పైడపు నాయుడు, రేవతమ్మ, రామకృష్ణారావు, అరవింద్ కిషోర్, వెంకట్రావు, సతీష్ మరియు ఆర్ఎస్ఐ నాయుడు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : దశమి రా.తె.3.53; మృగశిర ఉ.11.32; వ.రా.8.44ల 10.29. బుధవారం 01 -09 -2021

**మేషం** : బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది.

**వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

**మిథునం** : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచి కేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

**కర్కాటకం** : దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలో భాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యో గులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘం లోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల** : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా

### ఆంధ్ర యూనివర్సిటీలో విజయవంతంగా
## 69వ సంచారజాతుల విముక్తి స్వాతంత్ర్య దినోత్సవం



విశాఖపట్నం : ఆంధ్ర యూనివర్సిటీలో బీసీ సేన ఆధ్వర్యంలో 69వ సంచారజాతులవిముక్తి స్వాతంత్ర దినోత్సవం విజయవంతంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ శ్రీమతి గుండ గాని హరి వెంకట కుమారి గారు హాజరయ్యారు దీపారాధన చేసి సభను ప్రారంభించారు సంచార జాతుల కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సభలో సంచార జాతులు వారి యొక్క స్థితిగతులు కోసం సమస్యల కోసం జీవన విధానం కోసం పలు సూచనలు సభకు తెలియజేశారు ఇది విన్న మేయార్ గారు సంచార జాతికి నా పరిధిలో ఉన్న సహాయ సహకారాలు అన్నీ కూడా అందజేస్తామని రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం సంచార జాతులు ని అభివృద్ధి చేస్తుందని ప్రజానీకానికి తెలియజేశారు, తర్వాత ప్రొఫెసర్ ఎన్ ఏ డి పాల్ గారు సంచార జాతుల వారికి బీసీ మహిళలను గౌరవించి విశాఖ మేయర్ పదవి ఇవ్వడం అభినందనీయం అని అన్నారు సంచార జాతుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సంచారజాతుల వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ సేన రాష్ట్ర యువజన అధ్యక్షులు అనచంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ సంచార జాతులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా, విద్యాపారంగా గుర్తించాలని అభివృద్ధి చేసే నిర్ణయాలు తీసుకోవాలని, సంచార జాతులకు 10% ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేశారు తర్వాత బిసి రమణ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సంచార జాతులకు నగదు పంపిణీ చేయాలి అని తెలియజేశారు, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పితాని ప్రసాద్ గారు సంచార జాతుల వారినివారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు పూసల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ గారు మాట్లాడుతూ సంచార జాతులవారు కుల ధృవీకరణ పత్రాలు వెంటనే ప్రభుత్వం పూనుకొని విడుదల చేయాలి ఈ కార్యక్రమంలో బీసీ సేన యువజన విభాగం కార్యదర్శిమూత్రకర్ పండు, వై ఎస్ ఆర్ సి పి ఉమెన్ ఇన్ సెక్రటరీ అనురాధ గారు, పిచ్చకుంట్ల కులం రాష్ట్ర అధ్యక్షులు మూలకాల వెంకటరత్నం, గంగిరెద్దుల రాష్ట్ర నాయకులు గొల్లయ్య గారు, వీరభద్రయ్య కేంద్ర జాయింట్ సెక్రెటరీ మిర్యాల రమణగారు పసుపులేటి కనకరాజు, శ్యామ్ సంచారజాతుల నాయకులు కార్యకర్తలు యువకులు ఎంబీసీ నాయకులు తదితర ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కష్టాలను తీర్చే శ్రీ జగదాంబ మాత

సంకీర్తన



మహారాష్ట్రలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన ఒక పుణ్య స్థలాన్ని మీకు పరిచయం చేస్తున్నాం. మహారాష్ట్రలో ఉన్న ముఖ్యమైన పట్టణాల్లో ఒకటైన అహ్మద్‌నగర్‌కు సమీపంలోని మొహాదే అనే ప్రాంతం ఉంది. ఇక్కడ శ్రీ జగదాంబ మాతా ఆలయం ఉంది.

ఈ మాతను దర్శించు కునే భక్తులకు కోరిన కోర్కెలు, కష్టాలు తీరుతాయని బలమైన విశ్వాసం.

ఈ ఆలయం ఇక్కడ వెలిసేందుకు ఒక భక్తుడే ప్రధాన కారణం. అతని పేరే.. బన్సీ దహిఫలే. శక్తిపీఠాల్లో ఒకటైన మాహూర్ఘర్ అనే ప్రాంతంలో వెలసిన రేణుకా మాతకు తీవ్ర భక్తుడు. ప్రతిసారి అక్కడకు వెళ్లే భక్తుడు తమ గ్రామానికి వచ్చి వెలియాల్సిందిగా ప్రార్థించేవాడు.

ఆయన కోర్కె ప్రకారం ఒక రోజు దహిఫలే కలలోకి వచ్చిన రేణుకా మాత.. ఆ గ్రామంలోని కొండ శిఖరంపై వెలసివున్నట్టు చెప్పింది. అప్పటి నుంచి భక్తుడు అక్కడకు వెళ్లి పూజలు చేసి, ప్రార్థినలు చేయసాగాడు. రేణుక మాత మరో రూపమే శ్రీ జగదాంబ మాత పేరుగాంచింది. గురు రిషేదర్, గురు మచేంద్రనాథ్, కానిఫ్ నాథ్, కాహినాథ్, జాలింగర్ నాథ్ నాగనాథ్ అనే ప్రముఖులు ఈ ఆలయానికి వచ్చి ాతను దర్శించుకున్నారు. ఆశ్వని నక్షత్రం, ఏకాదశి రోజున శ్రీ జగదాంబ మాతకు ఉత్సవాలను నిర్వహిస్తారు. ఆలయంలో లిఖించిన శిలాఫలకాలపై శ్రీజగదాంబ మాత తన శక్తిపీఠం వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఆలయానికి సమీపంలో శివాలయం ఉంది.

దీనికి ఆనుకుని ఉన్న కోనేరులో పుణ్యస్నానం చేసిన తర్వాతే శ్రీ జగదాంబ మాతను దర్శనం చేసుకుమని భక్తులు చెపుతుంటారు.



# విశాఖ ఏజెన్సీ వైటిసి లో పనిచేస్తున్న శానిటేషన్, వాచ్‌మెన్ ల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి

## ఏపీ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్



పాడేరు : విశాఖ ఏజెన్సీ ఆదివాసి ప్రాంతమైన పెద బయలు, పాడేరు, అరకు వేలి, చింతపల్లి, 4 వైటీసీ లలో పనిచేస్తున్న 22 మంది శానిటేషన్ మరియు వాచ్ మే న్ ల లకు అందవలసిన ఐదు నెలల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: పెదబయలు, పాడేరు,అరకు వేలి, చింతపల్లి వైటిసి లో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలల నుండి నేటి వరకు జీతభత్యాలు లేకపోవడంతో వైటిసి లో పనిచేస్తున్న కార్మికులు అనేక కష్టాలు పడుతున్నారని వారికి తక్షణమే ఆదుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా కరోనా ఫస్ట్ వే, సెకండ్ వే టైం లో వైటిసి లో క్వారంటైన్ కేంద్రాలు ఏర్పాటు చేసిన సందర్భంలో తమ ప్రాణాలు పణంగా పెట్టి కుటుంబల అందరికీ దూరంగా ఉండి కరోనా బారిన పడిన వారికి సేవలందించినటువంటి పరిస్థితి ఉందని అలాంటి వారికి నేటి వరకు జీతాలు చెల్లించక పోవ డం చాలా దుర్మార్గమని అదే విధంగా కరోనా డ్యూటీ టైం లో శాని టేషన్, వాచ్ మేన్ లకు ఒక్కొక్క రికి నెలకు 15 వేల రూపాయల చొప్పున జీతాలు చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చారని నేటి వరకు అదికూడా చెల్లించ లేదని, కనుక తక్షణమే వై టి సి లో పని చేస్తున్నటువంటి కార్మికు లకు తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని లేని పక్షంలో వైటిసి కార్మికులతో ఆందో ళనలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.

# 31వవార్డులో ఘనంగా జన్మాష్టమి ఉట్టి పండుగ



విశాఖపట్నం : దక్షిణ విశాఖ 31వ వార్డులో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సాయంత్రం ఉట్టి కొట్టే సంబరంలో యువత ఉత్సాహంగా పాల్గొంటారు. స్థానిక లలితా కాలనీ మరియు కృష్ణ గార్డెన్స్ లోవార్డ్ వైస్సార్సీపీ దొడ్డి బాపు ఆనంద్ ముఖ్య అథితిగా విచ్చేసి ఉట్టి పండుగను ప్రారంభించారు. బాపు ఆనంద్ ఉట్టిని పొడవైన తాడుతో కట్టి క్రిందకి పైకి లాగుతూ ఉంటే ఆ ఉట్టిని పగలగొట్టడానికికి ప్రయత్నిస్తూ యువత పోటీ పడ్డారు. ఉట్టికొడుతున్న సమయంలో మహిళలు వారిపై వసంతం నీరు పోస్తూ, సంబ రాలు జరుపుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు మొల్లేటి లక్ష్మణ్, పోలిపిల్లి అప్పారావు, లక్కీ, లక్ష్మి, శ్రీదేవి, శిరీష మరియు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, పిల్లలు పాల్గున్నారు.

# కాలేట్టి నడవలేని స్థితిలో గిరిజన మహిళ

## ట్రైసైకిల్ అందించి కొత్త జీవితాన్ని ప్రసాదించిన నేను సైతం





కొయ్యూరు : విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో ఎందరో నిరుపేద గిరిజనులు ఏళ్ల తరబడి బాహ్య ప్రపంచంలో అడుగెట్టాలని తపిస్తూ సతమతమవుతున్న తరుణంలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ముందుకు వచ్చి వారి జీవి తాల్లో వెలుగు నిచ్చి ఓ కొత్త జీవితాన్ని చూపిస్తుంది. ట్రస్ట్ వ్యవస్థాపకులు శివప్రసాద్ ఆదేశాల మేరకు విశాఖ ఏజెన్సీ అరకు నియోజక వర్గం డుంబ్రి గుడ మండలం కుజబంగి గ్రామానికి చెందిన పాంగి. రాధిక గత కొన్నేళ్లుగా కాళ్ళకు శస్త్ర చికిత్స జరిగిన కూడా అమె కాలేట్టి గడప దాటి బాహ్య ప్రపంచంలో అడుగుపెట్టలేని స్థితిలో సతమత మవుతూ నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ సామాజిక మాధ్యమం ద్వారా సహాయం కోరిన వెంటనే స్పందించిన ఆయన ఫౌండేషన్ సభ్యుడు సయ్యద్ అస్లాం చేతుల మీదుగా మంగళవారం ట్రైసైకిల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాధిక కుటుంబ సభ్యులు ట్రస్ట్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజన మహిళ

# ఏపీ యుడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్షులుగా దొడ్డి ముత్యాలనాయుడు
- పాత్రికేయులకు అండగా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్
- రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి రాము



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు స్వామి

చోడవరం : ఏపీ యు డబ్ల్యూ జే చోడవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. చోడవరం పట్టణంలోని ఉషోదయ విద్యా కళాశాలలో కామ్రేడ్ దివంగత జి రాజశేఖర్ ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి రాము, రూరల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ స్వామి సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చోడవరం మండలం నుంచి చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా దొడ్డి ముత్యాలనాయుడు( చోడవరం ఆంధ్రప్రభ, పి సి ఇంచార్జ్) ఎన్నికకాగా, సానా సతీష్( ఉపాధ్యక్షులు), ఎస్ వి రమణ( ఆర్గనైజింగ్ సెక్రెటరీ), పి వి సత్యనారాయణ( జాయింట్ సెక్రెటరీ), డి సత్యనారాయణ( కార్యవర్గ సభ్యులు) గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చోడవరం ప్రెస్ క్లబ్ కు అధ్యక్షులుగా ఎన్నికైన దొడ్డి ముత్యాల నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై జిల్లా, రాష్ట్ర నాయకుల కు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. యూనియన్ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమావేశానికి ముందు ఇటీవల కరోణ తో మృతిచెందిన జర్నలిస్టు లకు మౌనం వహించి సంతాపం తెలిపారు . అనంతరం కే కోటపాడు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జి రాజశేఖర్ కుటుంబ సభ్యులకు చోడవరం( సీజే ఎఫ్ ) తరుపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర , జిల్లా యూనియన్ నాయకులు చేతులమీదుగా పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రూరల్ జిల్లా కార్యదర్శి పెంటకోట జోగినాయుడు, కౌన్సిల్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, కొప్పాక భాస్కర్, సీజేఐ పెద్దలు ఓరుగంటి రాంబాబు, వేపాడ జోజి, కోవెల శ్రీను, రాజగోపాల్, వేగి మహాలక్ష్మి నాయుడు, సీ జే ఎఫ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ప్రగడ శ్రీనివాసరావు, దేవరపల్లి నవ కుమార్, దేవరాపల్లి, కే కోటపాడు మండలాలకు చెందిన ఏపీయూడబ్ల్యూజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఏపీయూడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు దొడ్డి ముత్యాలనాయుడు తదితరులు

# మధురవాడ నాయకులుతో మంత్రి అవంతి ముఖాముఖి



మధురవాడ : నాయకులూ కార్యకర్తలు సమన్వయంతో కలిసి మధురవాడ అభివృద్ధికి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. శిల్పారామం జాతర లో 5,6,7, వార్డుల నాయకులు మరియు కార్యకర్తలు తో మంగళవారం రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖముఖీ కార్యక్రమంలో పాల్గొన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి అవంతి మాట్లాడుతూ. రానున్న రోజుల్లో విశాఖ పరిపాలన రాజధానిగా కాబోతుందన్నారు. శానిటేసన్, త్రాగు నీటిపై అలాగే ఇతర సమస్యలు ఫిర్యాదులు వచ్చాయని వాటిని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సాధారణ పౌరులు జీవనానికి ఎవరు అడ్డు వచ్చిన వదిలిపెట్టనన్నారు. ప్రభుత్వ భూములు ను ఎవరు ఖబ్జా చేసిన ఉపేక్షించేది లేదనీ అన్నారు . వారం లో ఒక రోజు వార్డులో తిరిగి సమస్యలు తెలుసుకుని పరీక్షించే దిశగా అడుగులు వేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నాయకులు కూడా సచివాలయంలు ను సందర్శించాలని,ఎవరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేసిన నా దృష్టికి తీసుకు వస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటునానామన్నామన్నరు. అధికారులు కూడా నిబంధనలు ప్రకారం చేయకపోయినా నా దృష్టికి తీసుకువస్తే వారిపై కూడా తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఇప్పటివరకు ఈ జోన్ లో అనేకే సంక్షేమ పథకాలు కోసం కోట్లు ఖర్చు చేశామని అన్నారు, అన్ని వర్గాల ప్రజలను సంతోషంగా ఉంచలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం మని తెలిపారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అలాగే మహిళలకు ప్రధాన పాత్ర వైఎస్సార్సీపీ పార్టీ ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మధురవాడ మీద దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో

రూరల్ ఎం ఆర్ ఓ ఆర్ నరసింహమూర్తి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, పట్టణ విభాగ అధికారి భాస్కర్ రావు, టి పిఓ లు, శానిటరీ ఇన్స్పెక్టర్, నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలేశున్ని దర్శించుకున్న పలువురు ఉన్నతాధికారులు







సింహాచలం : సింహగిరి పై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం నాడు విశాఖపట్నం డీ ఎఫ్ ఓ అనంత్ శంకర్ ఐ ఎఫ్ ఎస్ డాక్టర్ నందిని సలారియా ఐ ఎఫ్ ఎస్ (విశాఖపట్నం జూ క్యురేటర్) ఎన్ టీ పీ సీ డైరెక్టర్ ఎస్‌కే పాండే చీఫ్ జెనరల్ మేనేజర్ పలువురు ఉన్నతాధికారులు దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ ఈ ఓ సూర్యకల సాదర స్వాగతం పలుకగాఆలయంలో పూజలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు.

బేడా మండపంలో వీరికి వైధి కులువేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం కాశీ విశ్వేశ్వర ఆలయంలో శివునికి పూజలు నిర్వహించారు.

# తమకు ప్రాణ, మాన రక్షణ కల్పించాలి

## పెంట గ్రామానికి చెందిన దళిత మహిళలు రేవిడి సన్యాసమ్మ, అలమండ వెంకటలక్ష్మి, రేవిడి సూర్యకాంతం

విశాఖపట్నం : విశాఖ జిల్లా పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఏఎస్ఐ లు ఫిర్యాదు ఇచ్చినా తీసు కోకుండా, ముద్దాయిలకు వత్తాసు పలుకుతూ తమను తక్కువ జాతివారుగా దూషిస్తున్నారని పెంట గ్రామానికి చెందిన దళిత మహిళలు రేవిడి సన్యాసమ్మ, అలమండ వెంకటలక్ష్మి, రేవిడి సూర్యకాంతం లు ఆరోపించారు. మంగళవారం విజేఫ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెంట గ్రామం ఎస్‌సీ కాలనీలో నివాస ముంటున్న తమపై అకారణంగా దేవరాపల్లి గణేష్, దేవరాపల్లి,పైడిరాజు,దేవరాపల్లి రమణ మ్మలు తమపై దాడి చేసారని విలపించారు. తమపై అత్యాచారానికి ప్రయత్నించారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. పద్మనాభం పోలిసు స్టేషన్లో పిర్యాదు చెయ్యడానికి వెళ్తే పోలీసుల విచారణ చెయ్య కుండా నిందితులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. మంగళవారం విశాఖ పోలీసు కమిషనర్ కు స్పందన కార్యక్రమం ద్వారా పిర్యాదు చేసినట్లు తెలిపారు.తమపై అత్యా చారానికి ప్రయత్నించి చంపేస్తామని బెదిరిస్తున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుని ప్రాణ, మాన రక్షణ కల్పించాలని కోరారు. తమను తక్కువ జాతివారుగా కులంపేరుతో అవమా నించి, నిందితులకు కొమ్ముకాస్తున్న పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ పై కూడా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులలో రెవిన్యూ, పోలీసు సమన్వయంతో పనిచేయాలి

## డివిజినల్ స్థాయి రెవిన్యూ,పోలీసు సమావేశములో ఆర్.డి.ఓ ఎ.జి.చిన్ని క్రిష్ణ





కాకినాడ : డివిజను పరిధిలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు వారిపై జరుగుచున్న అత్యాచారాలు మరియు వారి రక్షణ విషయంలో కాకినాడ డివిజను స్థాయి రెవిన్యూ, పోలీసు అధికారుల సమన్వయ సమావేశము ఈ రోజు కాకినాడ రెవిన్యూ డివిజనలు అధికారి, ఎ.జి.చిన్నిక్రిష్ణ ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నిర్వహించారు.ఆర్డీవో చిన్నిక్రిష్ణ మాట్లాడుతూ ఎస్సీఎస్టీ కేసులలో కుల ధృవీకరణ పత్రములు నిర్ణీత గడువులో మంజూరు చేసి, ఎస్సీఎస్టీ కేసులలో నష్ట పరిహారము అందజేయు విషయములో తహాశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఆర్డీవో చిన్నిక్రిష్ణ తహాశీల్దార్లను ఆదేశించారు. అదే విధముగా పోలీసు శాఖ కేసుల పురోగతిలో విచారణ వేగవంతం చేయాలని భాదితులకు అండగా నిలవాలని సూచించారు.ఈసమావేశములో డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్‌పోలీసు (శాంతి భద్రతలు) విభాగము భీమారావు,డిప్యూటి సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు (ఎస్సీఎస్టీ సెల్ విభాగము -1,) బి.అప్పారావు, డిప్యూటి సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు (ఎస్సీఎస్టీసెల్ విభాగము -2), జి.ఎలియ సాగర్, ఎస్సీఎస్టీ తూర్పుగోదావరి జిల్లా కమీటి సభ్యులు నక్కా చిట్టిబాబు,ఐతాబత్తుల రామేశ్వరరావు, ఎస్సీఎస్టీ కాకినాడ డివిజన్ కమీటి సభ్యులు బండి ధర్మరాజు, బళ్ళ సూరిబాబు,కాకినాడ డివిజన్ తహాశీల్దార్లు, ఆర్డీవో కార్యాలయపు పరిపాలనాధికారి సి.హెచ్. వెంకటలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రమ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## దశ దిశ లేని చట్టం దిశ చట్టం : టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు తమర్ల సత్యనారాయణ




పాడేరు : గుంటూరు పెదకాకాని మెయిన్ రోడ్డు లో ఆగస్ట్ 15న హత్యకు గురైంది అందరికీ తెలిసిందే రమ్య కుటుంబాన్ని ఆదుకోవాలని హత్య చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పాడేరు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు తమర్ల సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికీ స్వాతంత్ర్యం వచ్చిన ఆగష్టు 15 న గుంటూరు పెదకాకాని ప్రాంతంలో రమ్య హత్యకావాడం ప్రభుత్వ వైఫల్యమేనని హత్య జరిగి 15 రోజులు కావస్తున్నా ఇప్పటికీ నిందితులను ఎటువంటి శిక్ష విధించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దశ దిశ లేని చట్టంగా దిశా చట్టం ఉందని అన్నారు అనంతరం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారాంజి ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నా చట్టాలు వైసీపీ నాయకులకు చుట్టంగా మారిందని రాష్ట్రంలో అసమర్థ పాలన నడుస్తుందని మహిళల పై దాడులు,హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించు పరిస్థితుల్లో ఇప్పటికైనా రమ్యకు హత్య చేసిన వారిని కఠినంగా శిక్షంచాలని లేదా పెద్ద ఎత్తున విద్యార్ధి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి మద్దతుగా సర్పంచ్లు బాకురు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు గంగాధర్,జర్సింగి నాని,విక్రమ్, వినోద్, దిలీప్, సురేష్, తెలుగు యువత నాయకులు చఫలి శంకర్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# లంకెలపాలెంలో డెంగ్యూ జ్వరాలుపై అవగాహన




పరవాడ : జివియంసి 79వ వార్డు లంకెల పాలెం సచివాలయం పరిధిలో గల లంకెల పాలెం విలేజ్ లో మలేరియా మరియు డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పరిసరాల పరిశుభ్రత గురించి వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మరియు స్పెషల్ ఆఫీసర్ సింహాచలం సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ హెల్త్ సిబ్బంది తదితరులు ప్రజలుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో ఎట్టి పరిస్థితుల్లో కూడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# 800 హెక్టార్లలో వరినాట్లు పూర్తి



మాకవరపాలెం : మండలంలో ఇప్పటి వరకు 800 హెక్టార్లలో వరినాట్లు పూర్తయ్యాయని ఏఒ సిహెచ్.చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో 1200 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా ఇప్పటి వరకు 800 హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయన్నారు.

వర్షాలు కురిస్తే మిగిలినవి కూడా మరో వారం రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. నాట్లు వేసిన అనంతరం కాలిబాటలు తీసుకోవాలన్నారు. ఈ బాటలు తీసుకోవడంపై వ్యవసాయ సిబ్బందితో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నాట్లు వేసిన వెంటనే గానీ, వారం రోజుల తర్వాత గానీ తూర్పు, పడమరగా కాలిబాటలు తీసుకోవడం ద్వారా పంటకు గాలి, వెలుతురు బాగా తగిలి దోమపోటు నివారించవచ్చునన్నారు.

దీంతో పాటు ఎరువులు, పురుగు మందుల పిచికారీ చేసేందుకు అనువుగా ఉంటుందన్నారు. రైతులు ఈ సూచనలను పాటించాలన్నారు. అలాగే ఈ క్రాప్ నమోదును కూడా వేగవంతం చేశామన్నారు.

# 3వ తేదీన రత్నగిరి పై ఆన్‌లైన్ ద్వారా వరలక్ష్మి దేవి పూజలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానం నందు భక్తుల సౌకర్యార్థం ది.03.09.2021వ తేదీన శ్రావణ శుక్రవారం రోజున శ్రీ వరలక్ష్మి పూజ పరోక్షంగా ఉదయం 8.00 గంటల నుండి ఆన్ లైన్ ద్వారా భక్తులు స్వయంగా వీక్షిస్తూ వరలక్ష్మి పూజ నిర్వహించుకునే విధంగా ఏర్పాటు చేయడమైనది. కావున భక్తులు వరలక్ష్మి పూజ ఆన్ లైన్ ద్వారా నిర్వహించుటకు గాను రుసుము రూ.558/- లు దేవస్థానం wed site. www.tms.ap.gov.in ద్వారా చెల్లించి వరలక్ష్మి పూజను జరిపించు కొనవచ్చును.సదరు పూజ పూర్తయిన తదుపరి శ్రీ స్వామివారి150గ్రా.బంగీ ప్రసాదము,ఒక రవిక వస్త్రం, పసుపు, కుంకుమ, అక్షింతలు పోస్టల్ ద్వారా పంపబడునని కావున భక్తులు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవలసిందిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కోరడమైనది.

# శ్రీదేవి సోడా సెంటర్ యూనిట్ విజయ యాత్ర....



విశాఖపట్నం : శ్రీదేవి సోడా సెంటర్ చిత్రం విజయవంతం చేసిన ప్రేక్షకుల మేలు మరువలేను అని చిత్ర హీరో సుదీర్ బాబు అన్నారు. శ్రీదేవి సోడా సెంటర్ యూనిట్ విజయ యాత్ర లో బాగంగా విశాఖ లో సందడి చేశారు. ఈ సందర్భంగా కెఎల్‌ఎం షాపింగ్ మాల్ లో విలేకరుల సమావేశం లో హీరో సుదీర్ బాబు మాట్లాడుతూ ఈ చిత్రానికి చిరంజీవి, ప్రభాస్, మహేష్ బాబు ఎంతో సపోర్ట్ చేశారు. అందరికీ ఆకట్టు కునే కుటుంబ నేపథ్యం కలిగిన చిత్రం. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఒక ఎలక్ట్రీషియన్ గా ఇందులో నటించాను. నా పాత్రకు మంచి పేరు వచ్చింది. విజయ యాత్ర కు విశాఖ రావడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. చిత్ర దర్శకుడు కరుణాకర్ మాట్లాడుతూ ఇంత పెద్ద విజయం అందించిన ప్రేక్షకుల మేలు మరువలేను. ఒక సోడా సెంటర్ చుట్టూ ఈ చిత్రం నడుస్తుంది. అందరూ బాగా నటించారు.

అనుకున్న దానికంటే అద్భుతమైన విజయం సాధించింది అన్నారు. విశాఖ నుంచి కాకినాడ, రాజమండ్రి, విజయవాడ , రాయలసీమ ప్రాంతాల మీదుగా విజయ యాత్ర నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో కమేడియన్ సత్యం, కెఎల్‌ఎం షాపింగ్ మాల్ ప్రతినిధి రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం




విశాఖపట్నం జిల్లా (మాకవరపాలెం) : ఘనంగా పౌర హక్కుల దినోత్సవం తామరం గ్రామంలో అధికారులు నిర్వహించారు. రెవెన్యూ, మండల పరిషత్తు, పోలీసు శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం లో గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలో వివక్ష కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని వారు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని చదువుపై దృష్టి సాధించాలని ప్రజలకు తెలిపారు. చదువు ద్వారానే అసమానతలను రూపుమాపాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏ యస్ డబ్ల్యూ ఓ బాబురావు, వార్డెన్ రామ సత్యనారాయణ, గ్రామ పెద్ద గొంతెన హరి బాబు, స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ నాయకులు అల్లంపల్లి రమణ, తాసిల్దార్ కార్యాలయం నుండి చైన్లు, మండల పరిషత్ కార్యాలయం ఏ ఓ, పంచాయతీ కార్యదర్శి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మార్తి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా కోవిడ్ వ్యాక్సినేషన్



గొలుగొండ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోవిడ్ వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. జోగుంపేట సచివాలయం తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా వ్యాక్సిన్ వేశారు.

# ఏరియా ఆసుపత్రి నర్సింగ్ సూపర్డెంట్ గా పద్మావతి

### నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో హెడ్ నర్సు ఉద్యోగం నుండి పదోన్నతి పొందిన పద్మావతి



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఏరియా ఆసుపత్రిలో హెడ్ నర్సుగా విధులు నిర్వహిస్తున్న పద్మావతి సోమవారం జరిగిన జూన్ యాప్ కౌన్సిలింగ్లో నర్సింగ్ సూపర్డెంట్ గా పదోన్నతి పొందారు. తాను చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం నర్సీపట్నం లోనే నర్సింగ్ సూపర్డెంట్ గా నియమించడం ఆనందంగా ఉందని ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఆమెను అభినందనలతో ముంచెత్తారు.

# అక్రమ మద్యం స్వాధీనం



అచ్యుతాపురం : అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్పెషల్ ఎన్ ఫోర్సుమెంట్ బ్యూరో సీఐ జనార్ధనరావు మంగళవారం తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న మార్టూరు గ్రామానికి చెందిన గట్ట సూరిబాబు నుండి 20 బాటిల్ లు ను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించునట్లు తెలిపారు. సీఐ వెంట ఎస్ఐ రాజేష్ ఉన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

### - జివిఎంసి ప్రాజెక్ట్ డైరెక్టర్(యు.సి.డి) వై.శ్రీనివాసరావు




విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి) వై. శ్రీనివాస రావు మంగళవారం 2వ జోన్ లో 10వార్డు కార్పొరేటర్ మద్దెల రామలక్ష్మితో కలసి పాత డైరీఫాం పరిసర ప్రాంతాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా చూడాలని, దోమలు వృద్ధి చెందకుండా పి.ఎమ్.ఎల్ ఆయిల్ కాలువలలో జల్లించి యాంటీ లార్వాని నిర్మూలించాలని, పూల కుండీలు, కొబ్బరి బొండాలు మొదలైన వాటిలో నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆదేశించారు.

ప్రతీ శుక్రవారం 'డ్రై డే' పాటించాలని, మలేరియా, డెంగ్యూ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సచివాలయ కార్య దర్శులకు, ఆర్.పి.లకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో...

ఆర్.పి.లు, మెప్మా సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

అనంతగిరి : రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక సామాజిక భద్రతను హరించే విధంగా 2004 నేటి నుండి రాష్ట్రంలో అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ విధానమును అమలు చేయాలనే ముఖ్య డిమాండ్తో రాష్ట్ర జాక్టో సంఘం పిలుపు మేరకు రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగులందరూ లిసెప్టెంబర్ 1వలి తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన ర్యాలీలు, బహిరంగసభలు చేపడుతుంది. అందులో భాగంగా విశాఖ జిల్లా కేంద్రం అయినా లిజీవీఎంసీ గాంధీ విగ్రహంలి వద్ద జరగబోయే నిరసన ర్యాలీ, బహిరంగ సభను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యాయులు మిత్రులు మరియు ప్రతి ఒక్క సి.పి.ఎస్ ఉద్యోగి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపియుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ రావు మరియు ఎస్.గౌతమ్ నాయుడు,వి సతీశ్, ఎం.జె.ఎస్.శంకర్ నాయుడు, డి.సింహాచలం నాయుడు, గణేష్ తదితర ఉపాధ్యాయులు సంయుక్త ప్రకటనలో తెలిపారు.మన ముఖ్య మంత్రి అన్ని హామీలను నెరవేరుస్తూ విధంగానే సిపిఎస్ రద్దు హామీని నెరవేర్చి ఉద్యోగుల గుండెల్లో నిలిచిపోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం(ఏపియుఎస్) కోరుకుంటుంది.

### మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి

# జన్మదిన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### నాయకులు, కార్యకర్తలకు కెవిఆర్ పిలుపు




పరవాడ : పరవాడ మాజీ శాసనసభ్యులు, స్నేహశీలి, అజాతశత్రువు, అందరువాడు నమ్మితే నిలబడే స్టార్ గండి బాబ్జి జన్మదిన వేడుకులు నేడు మొగలిపురంలో...

అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని అనకా పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కావున మండలములో గల నాయ కులు, కార్యకర్తలు గండి బాబ్జి అభిమానులు అంధరూ విధిగా ఈ కార్యక్రమానికి హజరుకాగలరు ఈసందర్భంగా అయన కోరారు.

# బరువు తగ్గించే కొబ్బరినూనె!



కొబ్బరినూనె సాధారణంగా ప్రతి ఇంటిలోను వాడుతూంటారు. కొబ్బరి నుండి తీసే ఈ నూనెలో అనేక ఔషధ మరియు ఆహార ప్రయోజనాలున్నాయి. కొబ్బరినూనెతో అనేక వంటకాలు కూడా చేస్తారు. కొబ్బరి చెట్లు అధికంగా వుండే కేరళ వంటి రాష్ట్రంలో కొబ్బరినూనె వాడకం ఎంతో విరివిగా చేస్తారు. కొబ్బరినూనె దాని రుచికే కాక, బరువును తగ్గించేందుకు కూడా వాడతారు. బరువు తగ్గాలనుకునేవారికి సరైన వంట నూనె కొబ్బరినూనె. మరి కొబ్బరి నూనె బరువును ఎలా తగ్గిస్తుందనే అంశంపై కొన్ని వాస్తవాలు పరిశీలించండి.

**బరువు తగ్గేటందుకు కొబ్బరినూనె వాడకం ..**

1. కొబ్బరి నూనె తేలికగా జీర్ణం అవుతుంది. దానికి కారణం అందులో ఫ్యాటీ యాసిడ్లు తక్కువ కనుక తేలికగా జీర్ణం అయిపోతుంది. శరీరంలో కొవ్వు నిల్వలు ఏర్పడకుండా కూడా వుంటుంది.
2. కొబ్బరినూనెలోని ట్రిగ్లీ సెరైడ్స్ జీవక్రియను పెంచి, ఫ్యాటీ యాసిడ్లను శక్తిగా మారుస్తాయి.
3. కొబ్బరి నూనె వాడకం ద్వారా మీరు తినాలనే కోరికలను తగ్గించుకోగలరు. ఈ నూనెలో కార్బోహైడ్రేట్లు అధికం. కేలరీలు అధికంగా వుండి ఆకలిని నియంత్రిస్తాయి.
4. బరువు తగ్గాలంటే మీ ఆహారంలో కొబ్బరి నూనె తప్పక చేర్చండి. వంటనూనెలలో ఆహారాలు వేయించే బదులుగా కొబ్బరి నూనె లో వేయించి మార్పు గమనించండి.
5. మీ లోని జీవ క్రియ పెంచేటందుకుగాను వ్యాయామానికి ముందు ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనె ఒక గ్లాసు వేడి నీటిలో వేసి తాగితే బరువు కూడా తగ్గుతుంది.
6. కొబ్బరినూనె జీర్ణక్రియ మెల్లిగా జరిగేలా చేసి ఆకలి లేకుండా చేస్తుంది. అంతేకాదు రక్తంలోని బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది.
7. బరువు పెరగటం, ఆకలి, అలసటలకు సంబంధించిన కేండిడా అనే ఒక ఈస్ట్ ను కొబ్బరినూనె అరికడుతుంది.
8. కొబ్బరినూనెనుండి ప్రయోజనాలు అధికంగా పొందాలంటే, దానిని రీఫైన్ చేయరాదు. స్వచ్ఛమైన కొబ్బరి నూనెను మాత్రమే వాడాలి. కనుక బరువు తగ్గాలనుకునేవారు తమ ఆహారంలో రుచికరమైన కొబ్బరినూనె చేర్చి బరువు, ఆరోగ్యం రెండూ పొందవచ్చు.

## మహిళల ఆరోగ్యకరమైన ఆహారాలు!



ఆరోగ్యకరమైన ఆహారాలు అంటే సహజంగా పచ్చటి కూరగాయలు, ఆకుకూరలు, తాజా పండ్లు, గింజధాన్యాలు, పప్పులు మొదలైనవిగా వుంటాయి. అయితే, కొంతమంది మహిళలకు 30 సంవత్సరాల వయసు పైబడినవరికి విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలు కావాలి. వ్యాధులతో పోరాడటానికి, సంతానోత్పత్తికి, ఆరోగ్యకరమైన శరీరంకొరకు వీరికి ఈ ఆహారాలు ప్రధానం. మీరు కనుక 30 సంవత్సరాలుపైబడిన మహిళలైతే, విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలను మీ రోజువారీ ఆహారంలో తప్పక చేర్చండి.

**30 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఆహారం!**


ఐరన్ అధికంగా - మహిళ ప్రతినెలా తన శరీరంనుండి పిరియడ్ కారణంగా కొంత ఐరన్ నష్టపోతుంది. ఐరన్ తగ్గితే అది మిమ్మల్ని బలహీనపరచి శరీరంలో రక్తహీనత ఏర్పరుస్తుంది. ఐరన్ అధికంగా వుండే ఆహారాలు, అలసట పొగొట్టి, రక్తహీనత, జుట్టు రాలటం, తలనొప్పి వంటివి కలిగించకుండా వుంటాయి. పచ్చని కూరలు, ఆకు కూరలు, బచ్చలి, గోంగూర, బీన్స్ వంటి వాటిలో ఐరన్ అధికం. లివర్, టూనా చేప కూడా అధిక ఐరన్ కలిగి వున్నాయి.

పండ్లు - 30 సంవత్సరాలు పైబడిన మహిళకు పచ్చి లేదా తాజా పండ్లు మంచి పోషకాలనిస్తాయి. వీరికి ఐరన్, కాల్షియం రెండూ ప్రధానం. బొప్పాయి, బఠాణీ, ఆలివ్, స్ట్రాబెర్రీ, ఆరెంజ్, కేన్ బెర్రీలు జంక్ ఫుడ్ బదులుగా తినండి. ఆకలి, అలసటలను వదలాలంటే పండ్లు తినాలి కాల్షియం - విటమిన్ డి, మెగ్నీషియంలతో ఇది వస్తుంది. 30 సంవత్సరాల పైన మంచి కార్బోహైడ్రేట్లు, కొవ్వులు మిమ్మల్ని రక్తపోటునుండి, గుండె జబ్బులనుండి కాపాడతాయి. కొవ్వు తక్కువగా వున్న పాల ఉత్పత్తులు, గోంగూర, బచ్చలి, వేపిన చేపలుసల్మాన్, టూనా, కొవ్వు తక్కువవుండే జున్ను, గుడ్లు, వెన్నతీసిన పాలు , గింజలు తినాలి. జంతు సంబంధిత ప్రొటీన్లు శరీరంనుండి కాల్షియం తీసుకుంటాయి. కనుక వీటిని తగ్గించండి. సాధ్యమైన మేరకు మొక్కల సంబంధిత ఆహారాలు తినాలి.

కొవ్వులు - చెడు కొల్లెస్టరాల్ తగ్గాలంటే మోనోశాట్యురేటెడ్ ఆహారాలు తినాలి. ఇవి గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వ్యాధి రాకుండా చేస్తాయి. బాదంపప్పులు, జీడిపప్పులు, బీఫ్, ఓట్ మీల్, పస్తా, బ్రౌన్ బ్రెడ్, వాల్ నట్స్, నువ్వులు, గుమ్మడి గింజలు మొదలైనవి మోనో శాట్యురేటెడ్ కొవ్వులు కలిగి వుంటాయి. మొక్క సంబంధిత నూనెలు ఆలివ్ నూనె, కెనోలా నూనె, గ్రేప్ సీడ్ నూనె, అవిసె గింజల నూనె మొదలైనవి కూడా 30 ఏళ్ళ మహిళలకు మంచివే. ఈ వయసు మహిళలు, ఆహారం ఒకటే తీసుకుంటే చాలదు. శారీరక సౌష్టవం కొరకు క్రమం తప్పకుండా కొంత సమయం రోజూ వ్యాయామం కూడా చేయాలి. తగినంత నీరు తాగి శరీరంలోని మలినాలు విసర్జించాలి.




# టీనేజ్ అమ్మాయిల్లో థైరాయిడ్ సమస్య




ఇటీవల కాలంలో థైరాయిడ్ సమస్య ఎక్కువగా టీనేజ్ అమ్మాయిల్లో కనిపిస్తోంది. టీనేజ్‌లో ఉండగానే ఈ వ్యాధిని గుర్తించి తగిన పోషకాహారం, వైద్యుడు సూచించిన మందులు వాడినట్లయితే 40-50 సంవత్సరాల మధ్యకాలంలో వచ్చే రుతు సంబంధ వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. మానవ శరీరంలోని వినాళ గ్రంధులలో ఈ థైరాయిడ్ ఒక గ్రంథి. మన శరీర వ్యవస్థనంతటినీ మెదడు తన అదుపులో ఉంచుకుంటుంది. ఒక ప్రణాళిక ప్రకారం మెదడు తన దైనందిన కార్యక్రమాలను నిర్వహించేందుకు రెండు అత్యంత కీలకమైన వ్యవస్థలపై ఆధారపడుతుంది. అందులో ఒకటి నాడీ వ్యవస్థ. రెండవది వినాళ గ్రంథి వ్యవస్థ దీనినే ఎండోక్రైన్ వ్యవస్థ అంటారు. ఈ ఎండోక్రైన్ వ్యవస్థలో అతి ముఖ్యమైన గ్రంథి థైరాయిడ్ గ్రంథి. సాధారణంగా థైరాయిడ్ గ్రంథి రెండు గ్రంథుల సముదాయం. అవి థైరాయిడ్ గ్రంథి ఒకటి మరొకటి పేరా థైరాయిడ్ గ్రంథి. థైరాయిడ్ గ్రంథి తైరాక్టిన్, (టి 4), ట్రై అయిడో తైరోనిన్ (టి 3) అనే హార్మోన్లను విడుదల చేస్తుంది. పేరా థైరాయిడ్ గ్రంథి పేరా థైరాయిడ్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కాల్షియం వినియోగాన్ని నియంత్రిస్తుంది. నేడు థైరాయిడ్ సమస్య ప్రతి ఆరుగురు మహిళల్లో ఒకరికి తప్పక ఉంటోందని సర్వేలు సూచిస్తున్నాయి.

వెనకటికాలంలో పోషకాహార ఫలితంగా ఎక్కువగా థైరా యిడ్ సమస్య ఉండేదికాదు. అయితే ఇటీవలకాలంలో ఈ థైరాయిడ్ గ్రంథి అస్తవ్యస్తంగా మారి ఆడవారు, చిన్న పిల్ల లలో ఎక్కువగా బాధపడటం మనం చూస్తున్నాం.

**వ్యాధికి మూలం** : శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ మనల ను శరీరంలో రోగాలను వృద్ధిచేసే సూక్ష్మక్రిములనుండి రక్షి స్తుంది. అయితే రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే అపరిపక్వ ఆహారాన్ని తీసుకోవడం వలన, విషతుల్యమైన ఆహారం శరీ రంలో పంపించడం వలన మనలో రోగ నిరోధక శక్తి నశించి. అంతర్గత వ్యతిరేకశక్తులు అధికం అయ్యాయి. కలుషితమైన నీరు తాగడం, ఆధునిక ఆహారపు అలవాట్లు, వాయుకాలుష్య వంటి ప్రాకృతిక అసహజాలవలన కూడా థైరాయిడ్ సమస్య లు అధికమవుతున్నాయి.చెట్లు నరికివేత ప్రక్రియతో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్ డైయాక్సైడ్ శాతం వాతావరణంలో పెరిగిపోవడం కూడా ఈ సమస్యకు కారణం. ఇటీవల కాలం లో రోగాలను త్వరితగతిన తగ్గేందుకు కొన్నిరకాలైన మందు ల ప్రభావంతో థైరాయిడ్ సమస్య అధికమవుతోంది. అలాగే కొన్నిరకాలైన ఎలర్జీకలి గించే ఆహారపదార్థాలను తెలియకుం డా తినేయడంతో జలుబు,తుమ్ములు,దగ్గు,ఆస్మా, చర్మంకమిలిపోవడం,జుట్టు రాలి పోవడం, కళ్లమంటలు, దురద వంటి వ్యాధుల తీవ్రతను తొలిదశలోనే గుర్తించలేకపోవడం.

**మానసిక ఒత్తిడి** : ఆహారపుఅలవాట్లకు తోడు మనం నిత్యం అనేక సమస్యలతో సతమతం అవుతుంటాం. అధిక ఒత్తిడితో అనేకమానసిక రుగ్మతలకుగురవు తున్నాము. థైరాయిడ్ సమ స్యకు ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఆర్థిక సమస్య లు, ఇంటి సమస్యలు, బైటి సమస్యలు ఇలా ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయేదాకా అనేక ఒత్తిళ్లకు గురవు తుంటాము. అయితే నేటి ఆధునిక కాలంలో మగవారి కన్నా ఆడవారిలోనే ఈ ఒత్తిడి శాతం అధికంగా ఉండటం గమనా ర్హం. ప్ర తి రో జూ ఇం టి ల్లి పా ది చాకిరీచేసుకుంటూ తాను కూడా ఆఫీసుకు వెళ్లి మళ్లీ వచ్చిరాగానే వంటపనులు చేస్తూ ఒక యంత్రంలా పనిచేసుకుంటూ పోతున్న ఆడవారిలో మానసిక ఒత్తిడి తీవ్రత అధికంగా ఉండి ఆహారవేళల్లో కూడా నియమ నిబంధనలు పాటించక పోవడంతో థైరా యిడ్ ప్రభావం వారి లో ఎక్కువగా ఉంటోందని తేలింది.

**అయోడిన్ లోపంతో** : అయోడిన్ తక్కువగా ఉండే ఆహారపదార్థాలను ఎక్కువగా తినడం వలన శరీరంలో హైపర్ థైరాయిడ్‌ఏర్పడుతుంది. ఇదిఎక్కువగాఅడవి, కొండ ప్రాంతా లలో నివసించేవారిలో అధికంగా కనిపిస్తుంది. వారు తీసుకు నే ఆహారంలో అయోడిన్ శాతం తక్కువగా ఉంటుంది. అలాగే వారు పండించే భూముల్లో కూడా అయోడిన్ శాతం ఎక్కువ వర్షాల వలన భూసారంతో కొట్టుకునిపోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది.

**థైరాయిడ్ లక్షణాలు** : థైరాయిడ్ లోపం ఉన్నవారిలో చేతులు వణకడం, ఎక్కువ వేడిని తట్టుకోలేకపోవడం, అధి కంగా చెమటలు పట్టడం, గొంతు వాపు, శ్వాసపీల్చుకోవడం కష్టంగా మారడం, అధికబరువు, ఆకలి మందగించడం, కొం దరు అధిక బరువుఉంటారు. మరికొందరు అతిగానూ చిక్కిపోతారు. కొందరు పెద్ద వారిలో బరువు తగ్గిపోవడం, విరేచనాలు కలుగుతుంటాయి. ఆహారం రుచిగాఉండక పోవడం, పల్లు రేటు పెరగడం, మెట్లు ఎక్కలేకపోవడం, మాట రాకుండా ఆయాస పడటం, వాంతి వచ్చినట్లుండటం, కాళ్లు నొప్పులు, కండరాలు బలహీనంగా ఉండటం, అరచేతులు ఎర్రగా మారడం కని పిస్తుంది.

## చర్మం ముడుతలను తగ్గించే 'ఖర్బూజా పండు'

పావుకప్పు ఖర్బూజా పండు గుజ్జులో రెండు టీస్పూన్ల పాలను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని శుభ్రం చేసుకుంటే చర్మంపైన ముడుతలను తగ్గిస్తుంది. అంతేకాకుండా చర్మం కూడా మృదువుగా తయారవుతుంది. ఖర్బూజా గింజలను ఎండబెట్టి, గింజలపై పొట్టు తీసివేసి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. తరువాత మెల్లిగా మర్దనా చేసుకున్నట్లయితే చక్కటి స్క్రబ్‌లాగా పనిచేసి శ్వేదగ్రంథులను తెరచుకునేలా చేస్తుంది. దాంతో చర్మం చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా మెరిసిపో తుంది. ఖర్బూజా పండు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ పండును క్రమం తప్ప కుండా తీసుకున్నట్లయితే ఎసిడిటీ, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గటంవల్ల వచ్చే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను కూడా దూరమవు తాయి. ఈ పండు తొక్కను కషాయంలాగా కాచి కొబ్బరినీటితో కలిపి తీసుకుంటే మూత్ర సంబంధ వ్యాధులు తగ్గుముఖం పడతాయి.


# మైగ్రేన్‌కు చెక్ పెట్టండిలా

మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు. ఇప్పుడు అటువంటి మైగ్రేన్ తలనొప్పికి విరుగుడుగా ఆకుప చ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటిని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్య్ర లు చెబుతున్నారు.చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి.వీటన్నింటినీ ఆ వచ్చి న డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్ట లు, అంట్లు తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నెట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగి పోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు.

నేటి ఆధునిక యాంత్రిక జీవనంలో ఒత్తిడికి లోనయ్యేది ఎక్కు వగా ఆడవారేనని సర్వేలు చెబుతున్నాయి. మగవారు కేవలం సంపా దించడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ఇం ట్లో చిన్నచిన్న విషయాలన్నింటినీ ఆడవారే దగ్గరుండి మరీ చూసు కోవాల్సివస్తోంది. ఉదయం లేచిన దగ్గరనుంచి పాలబిల్లు, కరెంట్ బిల్లు, ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడం, అవసరం అనుకుంటే బ్యాంకులకు వెళ్లి గోల్డ్ లోన్ తీసుకురావడం వంటి పనులతో పాటు రొటీన్‌గా తెచ్చే కూరగాయలు, ఇంటి సరుకులు ఇవన్నీ ప్లాన్ చేసుకుని తీసుకురావడంలో మహిళలు ప్రధానపాత్ర వహి స్తున్నారు.

మగవారు కేవలం ఒక పదివేలు లేకపోతే 12 వేలు సింపుల్‌గా తమ భార్యల చేతుల్లో పోసేసి చేతులు దులుపు కుం టున్నారు. మళ్లీ ఆ డబ్బులతోనే చిట్స్ కట్టాలి, ఎల్ఐసీ పాలసీలు కట్టాలి, పిల్లల స్కూలు ఫీజులు కట్టాలి వీటన్నింటినీ ఆ వచ్చిన డబ్బుతోనే సరిపెట్టాలి. ఇంకా అవకాశం ఉంటే వీటిల్లోనే సేవ్ చేసి భర్త అవసరాలకి సర్దుబాటు చేయాలి. మళ్లీ మధ్యలో డబ్బుకోసం చెయ్యిచాచాల్సివస్తే భర్తలు నీకిచ్చిన డబ్బుకు లెక్కచెప్పమంటూ దబాయిస్తుంటారు. ఒక పక్క ఇన్ని పనులు ఒంటిచేత్తో చేస్తూనే మరో పక్క తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇంటిల్లిపాది బట్టలు, అంట్లూ తానే చేయాల్సివస్తోంది. మరి ఇన్ని సమస్యలను నె ట్టుకొస్తున్న మహిళల్లో ఒత్తిడి శాతం పెరిగిపోయి అది క్రమంగా మైగ్రేన్ తలనొప్పిగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదని వైద్య లు చెబుతున్నారు.ఇప్పుడుఅటువంటి మగ్రేన్‌తలనొప్పికి విరుగు డుగా ఆకుపచ్చని యాపిల్స్ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వీటి ని తింటే మైగ్రేన్ తలనొప్పిని దూరం చేయవచ్చని వైద్యులు చెబు తున్నారు.

# చాక్లెట్ తింటే మధుమేహం దూరం!



లండన్‌: రోజు వంద గ్రాముల చాక్లెట్ తిని మధుమేహాన్ని దూరం చేసుకోవచ్చంటున్నారు తాజా అధ్యయనకారులు. త్వరలో డాక్టర్లు కూడ ఇదో వైద్యంగా సలహా ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. డార్క్ చాక్లెట్ తీసుకోవడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించ వచ్చని లండన్ లోని వార్విక్ యూనివర్శిటీ జరిపిన పరిశోధనల్లో వెల్లడైంది. చాక్లెట్ లో ఉండే పదార్థాలు ఇన్సులిన్ లెవెల్స్ ను నియంత్రిస్తాయని తద్వారా గుండె జబ్బులు కూడ వచ్చే అవకాశం తగ్గుతుందని చెప్తున్నారు. వార్విక్ విశ్వవిద్యాలయం అధ్యయనకారులు 18 నుంచి 69 ఏళ్ళ మధ్య వయసుగల 1153 మందిపై నిర్వహించిన పరిశోధనల్లో తాజా విషయాలు వెలుగులోకి వచ్చాయి. చక్కెర వ్యాధి గ్రస్థులు ప్రతిరోజూ వంద గ్రాముల డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల మధుమేహం నియంత్రణకు సహకరించడంతోపాటు ఇతర హృద్రోగ సమస్యలు కూడ చాలావరకూ తగ్గే అవకాశం ఉందని లక్సెంబర్గ్ పరిశోధనల్లో తెలుసుకున్నారు. డార్క్ చాక్లెట్ తయారీకి వినియోగించే కోకోలో మధుమేహాన్ని నియంత్రించే శక్తి ఉన్నట్లు పరిశోధకులు కనుగొన్నారు. ప్రతిరోజూ 100 గ్రాముల చాక్లెట్ ను తీసుకోవడం వల్ల లివర్ లోని ఎంజైములు అభివృద్ధి చెంది, ఇన్సులిన్ ను నియంత్రించేందుకు తోడ్పడుతుందని పరిశోధకులు చెప్తున్నారు. అలాగే ఈ చాక్లెట్ ను ప్రతిరోజూ తీసుకునేవారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, రోజుకు 28.8 గ్రాముల చొప్పున ప్రతిరోజూ తీసుకునే వారిలో చురుకుదనం పెరిగి ఉత్సాహంగా ఉన్నట్లు పరిశోధనల్లో తేలినట్లు చెప్తున్నారు. అంతేకాక కోకో ఉన్న ఉత్పత్తులను తరచుగా తీసుకోవడం వల్ల కూడ గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండొచ్చని, ఇది గుండె మెటబాలిక్ కండిషన్ ను మెరుగు పరుస్తుందని వార్విక్ మెడికల్ స్కూల్ పరిశోధకుల సెవేరియో స్టేంజెస్ తెలిపారు. పరిశోధనా వివరాలను బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ లో ప్రచురించారు.

# జుత్తు ఊడిపోతోందా??!

జుత్తు అందాన్ని రెట్టింపు చేస్తుంది అన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తారు. అందమైన జుత్తును సొంతం చేసుకోవాలని రకరకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. జుత్తుని ఎంత జాగ్రత్తగా చూసుకున్నా, ఎంత పోషణ చేసినా ఊడిపోవడం అన్నది తరచూ జరుగుతూనే వుంటుంది.అలా ఊడిపోకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటిస్తే సరి. వీటివల్ల ఒత్తుగా కూడా పెరుగు్ంది. ఉసిరికాయలను ముక్క లుగా చేసి బాగా ఎండబెట్టాలి. ఎండిన ఈ ముక్కలను కొబ్బరి నూనెలో వేసి వేడి చేసి ఒక రాత్రంతా ఉసిరి ముక్కలను నూనెలో ఉంచి, మరుసటి రోజు వాటిని తీసేసి ఆ నూనెను తలకు అప్లయి చేసుకోవాలి. ఈ నూనెను కొన్ని రోజుల పాటు వాడితే జుత్తు ఊడిపోవడం తగ్గుతుంది. అలాగే బలంగా పొడువుగా పెరుగుతుంది. ఉసిరికాయలను మెత్తగా చేసుకుని కొద్దిగా రసం పిండి దానికి సమానంగా నిమ్మరసం జత చేసి ఈ మిశ్రమాన్ని షాంపూతో పాటు తలకి అప్లయ్ చేయాలి. తరువాత కొద్ది సేపుఆగి తలస్నానం చేయాలి. ఈ విధంగా కొన్ని వారాలు చేస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చు. ప్రతిరోజూ కొబ్బరినూనెలో కొద్దిగా నిమ్మరసం కలిపి జుత్తుకు అప్లయ్ చేయాలి. దీని వలన మంచి నిగారింపు వస్తుంది. ఊడటం తగ్గుతుంది. కొత్తిమీర రసాన్ని తలకు పట్టించి ఆరిన తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా చేయడం వలన కూడా జుత్తు ఊడటాన్ని నిరోధించ వచ్చు. నిమ్మకాయ గింజలు, కొద్దిగా మిరియాలు కలిపి ముద్దుగా నూరుకుని ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి ఆరిన తరువాత స్నానం చేయాలి. పెసలు ఉడికించి ముద్దగా చేసి దానిలో కొద్దిగా మెంతిపొడి కలిపి ఈమిశ్ర మాన్ని తలకు పట్టించి ఆరిన అనంతరం తల స్నానం చేయాలి. ఈ చిట్కా జుత్తు ఊడటాన్ని బాగా నిరోధిస్తుంది. ఒక గ్రాము మిరియాల పొడి, వందగ్రాముల పెరుగులో కలిపి ఈమిశ్ర మాన్ని తలకుపట్టించి, ఆరిన తరువాత తల స్నానం చేయాలి. రోజూ బాదం నూనెతో కుదుళ్ళ నుండి మూడు సార్లు మర్దన చేసుకోవాలి. బాదం నూనె హెయిర్ ఫాల్‌ని బాగా తగ్గిస్తుంది. ఆరోగ్యంగా వుంచుతుంది. జుట్టు కూడా మృదుత్వం సంతరించుకుంటుంది

# భారత్ పతకాల పంటలో మెరిసిన మరో కాంస్యం..



టోక్యో : భారత్ పతకాల పంటలో మరో కాంస్యం పతకం మెరిసింది. మహిళా షూటర్ అవని లేఖారా 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. తాజాగా... పారాలింపిక్స్ షూటింగ్‌లో సింగ్‌రాజ్ అధానా క్యాంస పతకాన్ని గెలుచుకున్నారు. మంగళవారం జరిగిన ఫైనల్‌లో చైనా క్రీడాకారుడు డిఫెడింగ్ ఛాంపియన్ చావో యాంగ్ (237.9 ) పారాలింపిక్ రికార్డు సృష్టించి స్వర్ణం సాధించగా, మరో చైనా క్రీడాకారుడు హువాంగ్ జింగ్ (237.5) రజతం అందుకున్నాడు.

**8 కి చేరిన భారత పతకాల సంఖ్య..**

పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్ 1 విభాగంలో 216.8 పాయింట్లు సాధించి సింగ్‌రాజ్ అదానా మూడో స్థానంలో నిలిచారు. భారత్ తరపున పాల్గొన్న మరో షూటర్ మనీశ్ అగర్వాల్ ఫైనల్స్‌లో ఏడో స్థానంతో సరిపెట్టుకున్నారు. మొత్తంగా సింగ్‌రాజ్ అదానా కాంస్యంతో భారత పతకాల సంఖ్య 8 కి చేరింది. ఇందులో 2 స్వర్ణాలు, 4 రజతాలు, 2 కాంస్య పతకాలు ఉన్నాయి.

**సింగ్‌రాజ్ అధానాకు ప్రముఖుల అభినందనలు..**

షూటింగ్‌లో క్యాంస పతకాన్ని సాధించిన సింగ్‌రాజ్ అధానాకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ,ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ట్విటర్ ద్వారా అభినందనలు తెలిపారు.



**ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ ను విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేస్తున్నా విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు. తర్వాత మంత్రి బొత్స చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు కు శుభాకాంక్షలు తెలియజేశారు.**

## మూడు రాజధానులకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి**



చిత్తూరు : మూడు రాజధానులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అన్నారు. సీఎం ఎక్కడి నుంచి పరిపాలిస్తే అదే రాజధాని అవుతుందని ఆయన తెలిపారు. అది విశాఖ కావచ్చు, విజయవాడ కావచ్చు.. ఇంకొకటి కావచ్చు అని గౌతమ్ రెడ్డి వ్యాఖ్యనించారు.

## శ్రీశైలానికి పెరిగిన వరద ప్రవాహం

శ్రీశైలం ప్రాజెక్ట్/అచ్చంపేట: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జూరాల, సుంకేసుల, హంద్రీ నదుల నుంచి 33,650 క్యూసెక్కుల వరద ప్రవాహం శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతోంది.

# ఫుట్‌పాత్ లపై చేపల అమ్మకాలను నివారించండి



విశాఖపట్నం : ఫుట్ పాత్ లపై చేపల అమ్మకాలను నివారించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన శానిటరీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె 3వ జోన్ 19 వార్డు పరిధిలోని ఎం.వి.పి. కాలనీ, ఆశవాని పాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అప్పుఘర్ నుండి కామత్ హోటల్ వరకు ఫుట్ పాత్ లపై చేపల అమ్మకాలు జరిపి వ్యర్థాలు అక్కడే పడవేయడంతో ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని, వెంటనే చేపల అమ్మకాలు జరపకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఎం.వి.పి. కాలనీలో డోర్ టు డోర్ చెత్త నిర్వహణ సరిగా జరగడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రతీ రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదని, వ్యర్థాలు కాలువలలో అడ్డుపడటం వలన మురుగునేరు నిల్వ ఏర్పడుతుందని, కాలువలు శుభ్రం చేయాలని, కాలువలలో మరుగు పారే విధంగా అడుగు భాగం మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. అపార్ట్మెంట్లు అధికంగా ఉన్న వార్డులలో ఇంటింట చెత్త సేకరించుటకు అదనంగా చెత్త సేకరణ వాహనాన్ని ఏర్పాటు చేయాలని కార్యనిర్వాహక ఇంజినీరును(మెకానికల్) వారిని ఆదేశించారు.

అనంతరం సేంద్రియ ఎరువు తయారు చేయు ఇంటిని సందర్శించి ఎరువు తయారు చేయు పద్ధతులను అడిగితెలుసుకొని వారికి కొన్ని సూచనలు ఇచ్చారు. సేంద్రీయ ఎరువుపై ప్రజలకు అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. మురికివాడలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహనల కార్యక్రమం నిర్వహించాలని, వర్షపు నీరు, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలు పొడిగా ఉండే విధంగా చూడాలని, ప్రతీ శుక్రవారం "డ్రై డే" పాటించేలా అవగాహన కల్పించాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, 3వ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజినీరు(మెకానికల్) చిరంజీవి, సహాయక ఇంజినీర్లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మార్కెట్ లో కోటి 25 లక్షల విలువ చేసే లిక్విడ్ గంజాయి స్వాధీనం

**- వ్యక్తి అరెస్టు - బైకు సీజ్**



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : అంతర్జాతీయ మార్కెట్లో కేజీ సుమారు ఐదు లక్షల రూపాయలు విలువ చేసే లిక్విడ్ గంజాయి అక్రమంగా తరలిస్తుండగా రూట్ వచ్ లో భాగంగా విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం మండలం బైరెడ్డి పాలెం వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా...25 కేజీలు లిక్విడ్ గంజాయి అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని అసిస్టెంట్ ఎన్ ఫోర్స్ మెంట్ సూపర్డెంట్ డి వి జి రాజు విలేఖర్లకు తెలిపారు సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నర్సీపట్నంలో ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో మాట్లాడారు ఏజెన్సీ ప్రాంతంలోని జి.మాడుగుల మండలం కొవరాపల్లి గ్రామం లవసింగి పంచాయతీ బయ్యపురెడ్డి సత్యనారాయణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 500 రూపాయలు , బైకు సీజ్ చేశామన్నారు.మరో ఇద్దరు తప్పించుకొని పారిపోయారు. వారి వివరాలు తెలియడం లేదన్నారు. దొరికిన వ్యక్తి వద్ద సెల్ఫోన్ కూడా లేకపోవడం వల్ల సమాచారం కొంత సేకరణ ఇబ్బందిగా ఉందన్నారు. లిక్విడ్ గంజాయి తయారు చేసే యంత్రం కూడా జి.మాడుగుల మండలం లో సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ చలపతి, సిఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఆమె 2వ జోన్ 9 నుండి 13వ వార్డుల పరిధిలో జరుగు అభివృద్ధి పనులపై జివిఎంసి ఇంజినీర్లుతో మేయర్ క్యాంప్ ఆఫీస్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.30 కోట్ల వ్యయంతో పద్మనాభపురం నుండి హనుమంతవాక జంక్షన్ వరకు త్రాగునీరు పైపు లైనుల ప్రాజెక్ట్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి ఆరిలోవ పరిసర ప్రాంతాలలో త్రాగునీరు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీహరినగర్, కైలాష్ నగర్ తదితర కొండవాలు ప్రాంతాలలో త్రాగునీరు అందించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని, అక్కడ ఓవర్హెడ్ ట్యాంకుల నిర్మాణానికి అవకాశాలను పరిశీలించి, సూర్యతేజ నగర్, గాంధీ నగర్, కృష్ణా నగర్లలో త్రాగునీరు కల్పించుటకు సబ్ లైన్లు, నూతనంగా పైపులైన్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. 9 నుంచి 13 వార్డు పరిధిలో అమృత్ పథకంలో కొళాయి కనెక్షన్లు వేయాలని, హనుమంతవాక నుండి దయాల్ నగర్ తదితర ప్రాంతాలలో భూగర్భ మురుగునీటి సదుపాయాల కల్పనకు అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముడసర్లోవ గ్యాలరీ మరమ్మతులు, పార్కులో క్లీనింగ్ చేపట్టాలని, నర్సరీ ఉన్న ప్రదేశంలో కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, అపోలో హాస్పటల్ వద్ద స్మశాన వాటికలో బోర్ వెల్ వేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కొన్ని ఇండ్లకు ఆస్తి పనులు వేయలేదని, అందుకు వారికి మంచినీటి సదుపాయాలు లేవని, అటువంటివి గుర్తించి వారందరికీ ఆస్తిపన్ను విధించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. వార్డులలో పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, టెండర్ల దశలో ఉన్న పనులను త్వరగా కాంట్రాక్టర్లకు అప్పగించి పనులు మొదలు పెట్టేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు కనీస అవసరాలైన రోడ్లు, కాలువలు, త్రాగునీరు,

వీధి దీపాల నిర్వహణ వంటివి పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో రెండవ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, పర్యవేక్షణ ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, కార్యనిర్వాహక ఇంజనీరు(స్మార్ట్ సిటీ) సుధాకర్, సహాయక ఇంజనీర్లు అప్పాజీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా వైస్ కాన్సూల్ గీతం సందర్శన




సాగర్‌నగర్ : ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ కార్యలయం (చెన్నై) వైస్ కాన్సుల్ ఆండ్రూ కోలిస్టర్ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యాన్ని సందర్శించారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, రీసెర్చి అండ్ కన్సెల్‌టెన్స్ డైరక్టర్ రాజా.పి.పప్పు, ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ డైరక్టర్ ఎ.భట్టాచార్యతో ఆస్ట్రేలియ వైస్ కాన్సుల్ ఆండ్రూ కోలిస్టర్ సమావేశమయ్యారు. ఆండ్రూ కోలిస్టర్ మాట్లాడుతూ గీతం లోని మౌలిక సధుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయని ప్రశంసించారు. గీతం, ఆస్ట్రేలియన్ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యం కోసం తన సహకారం అందిస్తానన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా ఎదగడానికి ప్రణాళికాయుతంగా ముందుకు వెళ్ళతున్నా మన్నారు. ఫిజియోథెరపి, సముద్ర శాస్త్ర అధ్యయనాలు, మేనేజ్‌మెంట్ నైపుణ్యం తదితర విభాగాలలో ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాల భాగస్వామ్యం పట్ల గీతం ఆసక్తితో ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో ఉన్నత విలువలతో కూడిన మానవ వనరులను తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు.

తమ ప్రయాణంలో ఆస్ట్రేలియాలోని ఉత్తమ విద్యాసంస్థలతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా వైస్ కాన్సుల్ ఆండ్రూ కోలిస్టర్‌ను ఎమ్.శ్రీభరత్ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# వి-శాఖ అభివృద్ధిని టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారు

**వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్**



విశాఖపట్నం : ఉత్తరాంధ్రను భక్షించిన వాళ్లే రక్షణ అంటూ మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ నేతలకు తగిన బుద్ధి చెప్పినా సిగ్గు రాలేదన్నారు. "విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తే చంద్రబాబు అడ్డుకుంటున్నారు. విశాఖ అభివృద్ధిని టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారు. విశాఖను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని చూస్తే టీడీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేయలేదా. విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను ఎల్లో మీడియాతో కలిసి దెబ్బ తీస్తున్నారు. రానున్న రోజుల్లో విశాఖ సముద్రంలో కలిసి పోతుందని తప్పుడు ప్రచారం చేశారు. అమరావతి కోసం విశాఖకు అన్యాయం చేస్తున్నారు. విశాఖకు రైల్వే జోన్ రాకుండా టీడీపీ ఎంపీలు లేఖలు రాశారు. విశాఖకు చంద్రబాబు అన్యాయం చేస్తుంటే ఎందుకు ఉత్తరాంధ్ర టీడీపీ నేతలు నోరు మెదపలేదని" అమర్‌నాథ్ ప్రశ్నించారు.

"ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో గెలిసిన టీడీపీ నేతలు.. చంద్రబాబు బంట్రోతుగా పని చేస్తున్నారు. చంద్రబాబు భజన చేసేందుకే టీడీపీ నేతలు సమావేశం పెట్టినట్లు ఉంది. ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఏనాడైనా చంద్రబాబు పట్టించుకున్నారా. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి శంకుస్థాపన చేసింది దివంగత మహానేత వైఎస్సార్. టీడీపీ ఉద్దండులు దద్దమ్మల్లా మాట్లాడారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఓడించారని అచ్చెన్నాయుడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని" ఎమ్మెల్యే అమర్‌నాథ్ ధ్వజమెత్తారు.

## కృష్ణా రివర్ బోర్డ్ సమావేశానికి హాజరు కానున్న ఏపీ అధికారులు




అమరావతి: విజయవాడలో నేడు కృష్ణా రివర్ బోర్డ్ ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఏపీ నుంచి ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు, ఈఎన్‌సి నారాయణ రెడ్డి, ఇంటర్ స్టేట్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి హజరు కానున్నారు. తెలంగాణ అక్రమ విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలని, ఉమ్మడి ప్రాజెక్టుల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని ఈ సమావేశంలో ఏపీ అధికారులు కోరనున్నారు. ఈ ఏడాది ఏపీకి 80 శాతం, తెలంగాణకు 20 శాతం కృష్ణాజలాలు కేటాయించాలని బోర్డును ఏపీ అధికారులు కోరే అవకాశం ఉంది. అదే విధంగా, మిగులు జలాల వినియోగాన్ని లెక్కించాలన్న తెలంగాణ వాదనను ఏపీ అధికారులు తోసిపుచ్చనున్నారు. మొత్తం పది అంశాలపై తమ వాదనను వినిపిస్తామని ఏపీ అధికారులు తెలిపారు.

# వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఏపీ మరో రికార్డు

అమరావతి: వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సొంతం చేసుకుంది. వ్యాక్సినేషన్‌లో మూడు కోట్ల డోసుల మైలురాయిని తాజాగా అధిగమించి రికార్డు సృష్టించింది. ఆరుకోట్ల జనాభాలో సగం మందికి పైగా వ్యాక్సినేషన్ వేసిన రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందింది. కాగా, కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని డోసులు వస్తే రాబోయే రెండు నెలల్లోనే మొత్తం వ్యాక్సినేషన్ పూర్తి చేస్తామని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థల సహకారంతో ఏపీలో శరవేగంగా వ్యాక్సినేషన్ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. నేటి స్పెషల్ డ్రైవ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 8.50 లక్షల మందికి వ్యాక్సిన్ వేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఇ?ప్పటివరకు మొత్తంగా 3,00,87,377 మందికి వ్యాక్సిన్ వేశారని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు తొలిడోసును 2,16,64,834 మంది వేసుకోగా.. రెండు డోసులు వేసుకున్నవారు 84,22,543 మందిగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com